

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

### కర్నూలు క్యాన్సర్ ఆసుపత్రిని అందుబాటులోకి తెస్తాం

- ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా ఇక్కడే అత్యున్నత వైద్యం
- పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్

8

# గెలుపే ధ్యేయంగా..



- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై చంద్రబాబు పిలుపు
- ఓటర్ల నమోదుపై నేతలకు దిశానిర్దేశం
- జనసేన, బీజేపీల సమన్వయంతో ముందుకెళ్లాలి
- టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు సూచనలు

సార్వత్రిక ఎన్నికలలో సాధించిన అఖండ విజయం.. నాలుగు నెలల ప్రభుత్వ పాలనలో సాధించిన దిగ్విజయాలు వెరసి -తెలుగుదేశం పార్టీ గెలుపు దిశగా పరుగులు తీస్తోంది. ఈ తరుణంలో వచ్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ గెలుపే ధ్యేయంగా పార్టీ శ్రేణులు పని చేయాలని అగ్రనేత చంద్రబాబు పిలుపునిచ్చారు. ఉమ్మడి గోదావరి జిల్లాలు, కృష్ణా గుంటూరు జిల్లాలకు అభ్యర్థులను ప్రకటించిన నేపథ్యంలో -గెలుపు దిశగా కూటమి భాగస్వామ్యపక్షాలు సమన్వయంతో వ్యవహరించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులతో శుక్రవారం నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో -ఓటర్ల నమోదుపై శ్రేణులకు దిశానిర్దేశం వేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపుతో.. ఎన్డీయే విజయాలు శాశ్వతమయ్యే రీతిన -కూటమి భాగస్వామ్య పక్షాలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

3 లో

### పార్టీ పిలుస్తోంది..

# రా కదలి రా!

- సభ్యత్వ నమోదు షురూ!
- నేడు లాంఛనంగా ప్రారంభించనున్న అగ్రనేత చంద్రబాబు
- రూ.100తో సభ్యత్వం.. రూ.5 లక్షల వరకు బీమా
- సభ్యత్వ నమోదుతో తెదేపా బలోపేతంపై అగ్రనేత చర్చ
- ప్రభుత్వ విజయాలతో పార్టీలో కనిపిస్తోన్న కదనోత్సాహం
- నామినేటెడ్ పదవుల భర్తీపైనా చిగురిస్తోన్న కొత్త ఆశలు

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు అట్టహాసంగా నేటినుంచి మొదలవుతోంది. సభ్యత్వ నమోదుకు పార్టీ పిలుస్తోంది, రా కదలి రా! అన్న తరహాలో కోట్లాది కార్యకర్తలకు వర్తమానాలు వెళ్లాయి. సార్వత్రిక ఎన్నికలలో అఖండ విజయాన్ని అందుకున్న ఉత్సాహంతో పార్టీ బలాన్ని, బలగాన్ని మరింత పెంచేందుకు విస్తృతమైన ఏర్పాట్లు జరిగాయి. సభ్యత్వ నమోదును శనివారం ఉదయం పార్టీ అగ్రనేత చంద్రబాబునాయుడు మంగళగిరి కేంద్ర కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభిటంతో.. తెలుగుదేశం సభ్యత్వ పండుగ మొదలవుతుంది. పార్టీ సభ్యత్వం తీసుకున్న వ్యక్తులకు అమలుచేసే రూ.2లక్షల బీమా సౌకర్యాన్ని రూ.5లక్షలకు విస్తరించడంతో.. క్యాడర్‌లోనూ అపరిమిత ఉత్సాహం కనిపిస్తోంది. మరోపక్క పార్టీ కోసం కష్టించిన వాళ్లకు కచ్చితమైన గుర్తింపు దక్కగలదన్న సంప్రదాయం నేపథ్యంలో.. నామినేటెడ్ ఆశావహులు పెద్దఎత్తున పార్టీ సభ్యత్వాలు నమోదు చేయించేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ప్రభుత్వం అభివృద్ధి దిశగా దూసుకుపోతున్న తరుణంలో.. పార్టీలో ఉత్సాహం కదంతొక్కుతున్నట్టే కనిపిస్తోంది.

3 లో

### సరస్వతీ పవర్‌లో

## అటవీ భూములు ఉన్నాయా?

- పర్యావరణ అనుమతులు ఏ విధంగా పొందారు?
- అధికారులను నివేదిక కోరిన పవన్‌కళ్యాణ్

- వివరాలు 4 లో..

### మళ్లీ.. వీధుల్లో

# వెలుగులు

- నిర్వీర్యమైన ప్రాజెక్టును గాడిన పెడుతున్న సర్కారు
- వీధి దీపాల నిర్వహణకు రూ.150 కోట్లు..
- నిధుల విడుదలకు ఆర్థిక శాఖకు సీఎం ఆదేశం
- 55వేల అంగన్వాడీ కేంద్రాల్లో ఇండక్షన్ స్టౌలు
- వంటగ్యాస్ వినియోగాన్ని నియంత్రించే యత్నం
- సమర్థ విద్యుత్ వినియోగ అధ్యయనానికి త్రిసభ్య కమిటీ
- ఎనర్జీ ఎఫిషియన్సీపై సీఎం చంద్రబాబు సమీక్ష

- వివరాలు 2 లో..



### ప్రజలకు పూర్తిస్థాయిలో

## ఉచిత ఇసుకకు చర్యలు

- వారం, పదిరోజుల్లో అందుబాటులోకి తీసుకొస్తాం
- ప్రభుత్వ నిర్ణయానికి అధికారులు సహకరించాలి
- ఆన్‌లైన్‌లో రాకపోతే ఆఫ్‌లైన్‌లో అందించాలి
- బోట్స్‌మ్యాన్ సొసైటీ సభ్యులకు బిల్లులు చెల్లిస్తాం
- గత ప్రభుత్వ పెండింగ్ బిల్లులపై చర్చించి నిర్ణయం
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు

4 లో



### 29 నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లకు

# బుకింగ్స్

- దీపావళి రోజు నుంచి డెలివరీ ప్రారంభం
- లబ్ధిదారులకు 48 గంటల్లో ఖాతాల్లో నగదు
- మంత్రి నాదెండ్ల మనోహర్

8 లో

# మహా మోసాలు!

# భారీ భూకబ్జాలు!!



- సమస్యలు పరిష్కరించమంటూ 'ప్రజావేదిక'కు అర్జీలు
- తానేటి వనిత పేరుచెప్పి రూ.10 లక్షల దోపిడీ
- రిగ్గింగ్‌ను అడ్డుకున్నందుకు తెదేపా నేతలపై రౌడీషీట్
- వైసీపీ తమను రోడ్డున పడేసిందంటూ ఏఎన్‌ఎంల గోడు
- అక్రమ కేసుల నుంచి రక్షించమంటూ టీడీపీ నేతల వేదన
- బాధితుల గోడును ఓపికగా విన్న మంత్రి గొట్టిపాటి
- సమస్యలను పరిశీలించి తగురీతిన పరిష్కారానికి హామీ

- వివరాలు 6 లో..

### విశాఖ ఖ్యాతిని మరింత పెంచేలా

## అభివృద్ధి ప్రణాళికలు

- భోగాపురం విమానాశ్రయాన్ని అందుబాటులోకి తెస్తాం
- మెట్రో కారిడార్, రోడ్ల విస్తరణకు కార్యాచరణ సిద్ధం చేస్తాం
- మరిన్ని పరిశ్రమలు ఇక్కడికి వచ్చేలా చర్యలు తీసుకుంటాం
- సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి

7 లో



# మళ్లీ.. వీధుల్లో వెలుగులు




- నిర్వీర్యమైన ప్రాజెక్టును గాడిన పెడుతున్న సర్కారు
- వీధి దీపాల నిర్వహణకు రూ.150 కోట్లు..
- నిధుల విడుదలకు ఆర్థిక శాఖకు సీఎం ఆదేశం
- 55వేల అంగన్వాడీ కేంద్రాల్లో ఇండక్షన్ స్టౌలు
- వంటగ్యాస్ వినియోగాన్ని నియంత్రించే యత్నం
- సమర్థ విద్యుత్ వినియోగ అధ్యయనానికి త్రిసభ్య కమిటీ
- ఎనర్జీ ఎఫిషియన్సీపై సీఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో ఎనర్జీ ఎఫిషియన్సీ కార్యక్రమాలపై ఆ సంస్థ ప్రతినిధులు, అధికారులతో సీఎం చంద్రబాబు శుక్రవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ గ్రామ పంచాయితీల్లో వీధి దీపాల నిర్వహణకు రూ.100 కోట్లు, పట్టణ ప్రాంతాలకు రూ.50 కోట్లు విడుదల చేయాలని ఆర్థిక శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇంధన వాడకాన్ని తగ్గించేందుకు నూరుశాతం ఎల్ఈడి దీపాలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వం గ్రామ పంచాయితీలను పూర్తిగా నిర్వీర్యం చేయడంతోపాటు వీధి దీపాల నిర్వహణకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించలేదన్నారు. సాంకేతికతను వినియోగించి వీధిదీపాల నిర్వహణను మానిటరింగ్‌చేసి విద్యుత్ ఆదాకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్ఈడీ దీపాలు వినియోగించడం ద్వారా విద్యుత్ మిగులను 30నుండి 60 శాతం వరకూ పెంచవచ్చని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేపట్టిన బెస్ట్ పాలసీలను మళ్లీ అమల్లోకి తెచ్చి ఇంధన సామర్థ్యంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో ఉంచాలన్నారు. రాష్ట్రంలోని 55 వేల అంగన్వాడీ కేంద్రాల్లో వంటగ్యాస్ వినియోగాన్ని నియంత్రించేందుకు ఎలక్ట్రిక్ ఇండక్షన్ స్టౌలను వినియోగించాలని, అందుకోసం ఎనర్జీ ఎఫిసియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్‌తో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. వీధి దీపాల నిర్వహణతో పాటు సమర్థ విద్యుత్ వినియోగానికి సంబంధించి నివేదిక ఇచ్చేందుకు ఆర్థికశాఖ, ఇంధనశాఖతో పాటు ఈఈఎస్ఎల్ ప్రతినిధులతో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంతకుముందు ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ సిఇఓ విశాల్‌కపూర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎనర్జీ ఎఫిషియెన్సీ అంశాలకు సంబంధించి వివిధ అంశాలను ముఖ్యమంత్రికి వివరించారు.

## ఈఈఎస్ఎల్ తో ప్రభుత్వం అవగాహనా ఒప్పందం

రాష్ట్రంలో 1.5లక్షల గృహాలకు ఎనర్జీ ఎఫిషియెంట్ ఉపకరణాలతో విద్యుత్ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇఇఎస్ఎల్ సంస్థతో అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ రాష్ట్రంలో ఎనర్జీ ఎఫిషియెన్సీ పెంచేందుకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎనర్జీ ఎఫిషియన్సీ కార్పొరేషన్ లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఇఇఎస్ఎల్, హౌసింగ్ కార్పొరేషన్ సమన్వయంతో అదనంగా మరో 9 లక్షల ఇళ్లకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. సమావేశంలో రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర మున్సిపల్ మంత్రి పి నారాయణ, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, రాష్ట్ర మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ సింఘాల్, పిఆర్ అండ్ ఆర్డి ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఆర్థికశాఖ కార్యదర్శి జానకి, సీఎం కార్యదర్శి ప్రద్యుమ్న, ఎండి జెన్కో చక్రధర్ బాబు, ఏపీ ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీస్ లిమిటెడ్ సిఇఓ విశాల్ కపూర్, ఇతర ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# చెత్తనుంచే సంపద!



- వేస్ట్ టు ఎనర్జీ కేంద్రాల పునరుద్ధరణ
- వైసీపీ పన్నులు తినేసి చెత్త వదిలేసింది..
- 83లక్షల టన్నుల చెత్తను క్లీన్ చేయాలి
- వచ్చే జూన్‌నాటికి క్లీన్ స్టేట్ ఆవిష్కరణ
- అదనంగా 7.5 లక్షల ఇళ్లకు అమృత్ కుళాయిలు
- అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం
- మునిసిపల్ శాఖపై చంద్రబాబు సమీక్ష

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో అతిపెద్ద సమస్యగా ఉన్న చెత్త తొలగింపు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచెయ్యాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం చెత్త పై పన్ను వేసి... చెత్త తొలగించని కారణంగా 83లక్షల మెట్రిక్ టన్నుల చెత్త మిగిలిందని... దీన్ని వచ్చే జూన్ నాటికి పూర్తిగా తొలగించాలని సీఎం సూచించారు. వేస్ట్ టు ఎనర్జీ, చెత్తనుంచి సంపద కేంద్రాలను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెచ్చి సమస్యకు పరిష్కారం చూపాలని సీఎం అధికారులను ఆదేశించారు. సాలిడ్ వేస్ట్, లిక్విడ్‌వేస్ట్ మేనేజ్మెంట్ ప్రక్రియ పక్కాగా జరగా లని... ఆ మార్పు రాష్ట్రంలో ప్రతిచోటా కనిపించాలని అధికారులను ఆదేశించారు. వచ్చే గాంధీ జయంతి నాటికి సాలిడ్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ గాడిలో పడాలన్నారు. రాష్ట్రంలో టీడీఆర్ బాండ్లలో జరిగిన అక్రమాలపై సమగ్ర సమాచారం సేకరించాలని ఆదేశించారు. ఇప్పటికే వెలుగుచూసిన ఘటనపై మరింత సమాచారం సేకరించడంతో పాటు... ఇతర కార్పొరేషన్‌లలో జరిగిన అక్రమాలను సైతం బయటకు తీయాలన్నారు. అర్బన్ లోకల్ బాడీలలో మొత్తం 50 లక్షల గృహాలు ఉండగా... ఇప్పటి వరకు 30 లక్షల ఇళ్లకు నీటి కుళాయి సౌకర్యం ఉందని... మరో 7.5 లక్షల ఇళ్లకు అమృత్ పథకం కింద కుళాయి ద్వారా నీరు ఇచ్చేందుకు పనులు జరుగుతున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అయితే అమృత్ పథకం ద్వారా మరో 7.5 లక్షల ఇళ్లకు కూడా కుళాయి కనెక్షన్ ఇచ్చేలా పనులు పూర్తి చెయ్యాలని సీఎం సూచించారు. తిరుపతి, రాజమండ్రి, కాకినాడ, నెల్లూరులో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్స్ టెండర్లు, ఇతర ప్రక్రియ వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. అదేవిధంగా టిడ్కో ఇళ్ల ప్రాజెక్టు స్థితిగతులపైనా అధికారులు సీఎంకు వివరించారు. ఈ ప్రాజెక్టును సక్రమంగా పూర్తి చేసేందుకు అవసరమై నిధుల కేటాయింపునకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. దీనిపై ప్రత్యేకంగా సమీక్ష చేసి నిర్ణయాలు తీసుకుందామని సీఎం అన్నారు. పట్టణ ప్రాంతంలో ఇంకా ఇళ్ల నిర్మాణం ఏమేర చేపట్టాలి... లబ్దిదారులు ఎందరు ఉంటారు అనే విషయంలో నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వేస్ట్ మేనేజ్మెంట్, అర్బన్ ప్లానింగ్ వంటి విభాగాల్లో డ్రోన్లను సమర్ధవంతంగా ఉపయోగించుకుని ఫలితాలు రాబట్టాలని సీఎం సూచించారు. పిపిపి పద్ధతిలో పార్కులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చేపట్టాలని సీఎం సూచించారు.



## సభ్యత్వ నమోదు
# నేటి నుంచే

- రూ.100తో సభ్యత్వం.. రూ.5 లక్షల వరకు బీమా
- సభ్యత్వ నమోదుతో తెదేపా బలోపేతంపై చంద్రబాబు చర్చ
- నామినేటెడ్ పదవుల భర్తీపైనా ఉండవల్లి నివాసంలో సమీక్ష

అమరావతి (చైతన్య రథం): తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమంపై తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం సమీక్ష నిర్వహించారు. పార్టీని బలోపేతం చేయడం, నామినేటెడ్ పదవుల భర్తీపై ఉండవల్లిలోని తన నివాసంలో నేతలతో చర్చించారు. శనివారంనుంచి ప్రారంభమయ్యే తెదేపా సభ్యత్వ నమోదును రికార్డుస్థాయిలో చేపట్టేలా తెదేపా ఏర్పాట్లు చేస్తోంది. రూ.100 సభ్యత్వంతో తెదేపా కార్యకర్తలకు రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా, వారి కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం సాయం అందించనున్నారు. అలాగే, రెండో దఫా నామినేటెడ్ పదవుల భర్తీపైనా ఉదయం నుంచి మూడు గంటలపాటు నేతలతో ముఖ్యమంత్రి చర్చించారు. సాధ్యమైనంత త్వరగా రెండో లిస్ట్ విడుదల చేసేలా కసరత్తు చేస్తున్నారు. మొదటి దశలో ఇచ్చిన 21 నామినేటెడ్ పదవులకు రెట్టింపు సంఖ్యలో రెండో జాబితా ఉంటుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో కూటమి పక్షాలతోనూ చంద్రబాబు సంప్రదింపులు జరుపుతున్నారు. కష్టపడిన వారికే పదవి అనే విధానంలో భాగంగా నామినేటెడ్ పోస్టుల ఎంపికపై చర్చలు సాగుతున్నాయి.

### రెట్టించిన ఉత్సాహంతో..

ఇదిలావుంటే, తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం నేటినుంచి ప్రతిష్టాత్మకంగా ప్రారంభమవుతుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. శనివారం ఉదయం టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయాధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమంలో రూ.లక్ష రూపాయలు కట్టిన వారికి టీడీపీ నుంచి శాశ్వత సభ్యత్వం అందించనున్నట్టు చెప్పారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంతో రికార్డుస్థాయిలో నిర్వహించేందుకు రంగం సిద్ధమైందన్నారు. కేవలం రూ.100తో పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాద బీమా రూ.5 లక్షలు అమలుకానుందని, కార్యకర్తలకు పార్టీ కల్పిస్తోన్న గొప్పవరంగా అభివర్ణించారు. గతంలో ప్రమాద బీమా రూ.2 లక్షలుండగా.. దాన్ని రూ.5 లక్షలకు పెంచామన్నారు. సభ్యత్వ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ చనిపోయిన రోజే అంత్యక్రియలకు రూ.10,000 పార్టీ అందిస్తోందని చెబుతూ.. వారి కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం తెలుగుదేశం సాయం చేస్తోందని రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు.

### అండమాన్ నికోబార్ దీవుల్లోనూ..

ఆంధ్రుల సంక్షేమం, తెలుగు జాతి ఉన్నతి, దేశ ప్రగతికోసం పరితపించే వ్యక్తి సీఎం చంద్రబాబు నాయుడని అండమాన్ నికోబార్ దీవులకు చెందిన టీడీపీ రాష్ట్ర నాయకులు ఎన్ మాణిక్యరావు అన్నారు. సంక్షేమం, సంరక్షణ, అండమాన్ నికోబార్ దీవుల హక్కుల పరిరక్షణ, తమ సమస్యల పరిష్కారానికి దీవవాసులు టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. విజయనగరం ఎంపీ అప్పలనాయుడు, అండమాన్ నికోబార్ దీవుల జాతీయ ఉపాధ్యక్షుడు, రాష్ట్ర టీడీపీ ఇన్‌ఛార్జి మాధవనాయుడు శనివారం విజయపురాన్ని (పోర్ట్ బ్లెయిర్) సందర్శించనున్నట్టు మాణిక్యరావు వెల్లడించారు. ఈ నేపథ్యంలో అక్కడి ఆంధ్రా అసోసియేషన్ హాల్లో సాయంత్రం 5 గంటలకు టీడీపీ ఆన్‌లైన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. దీవుల్లోవుండే ప్రజల సంక్షేమానికి అందరూ టీడీపీ సభ్యత్వ నమోదు చేసుకుని టీడీపీలో చేరాలని కోరారు.

# గెలుపే మన ధ్యేయం

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై చంద్రబాబు పిలుపు
- ఓటర్ల నమోదుపై నేతలకు దిశానిర్దేశం
- జనసేన, బీజేపీల సమన్వయంతో ముందుకెళ్లాలి
- టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు సూచనలు



అమరావతి(చైతన్యరథం):దేశంలో, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలుచేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి.. శాశ్వతంగా ఎన్డీయే గెలిచేలా అందరం కలిసి కట్టుగా కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయాధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలంతా ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. పొలిటికల్ గవర్నెన్స్‌లో భాగంగా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, మండలాల వారీగా ఎన్డీయే కో-ఆర్డినేషన్ కమిటీలు ఏర్పాటు చేసు కొని ముందుకెళ్లాలని సూచించారు. మనం పని చేయాల్సింది ఇప్పటి కోసమే కాదు.. 2029 లోనూ మళ్లీ ఎన్డీయే గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి తూర్పు-పశ్చిమ గోదావరి, ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యనేతలతోపార్టీ అధినేత శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉమ్మడి తూర్పు-పశ్చిమ గోదావరి, ఉమ్మడి కృష్ణా- గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికల అభ్యర్థులుగా పేరాబత్తుల రాజశేఖర్, ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను ఎన్డీయే తరపున ఇప్పటికే ప్రకటించినట్టు చంద్రబాబు గుర్తుచేశారు. నాలుగు జిల్లాల్లోని నేతలందరి అభిప్రాయాలు తీసుకునే అభ్యర్థులను ప్రకటించామని, నవంబరు 6పట్టభద్రుల ఓట్లనమోదుకు చివరిరోజు కావడంతో.. ఆలోపు ఓటర్ల నమోదును పూర్తిచేయాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో మూడు పార్టీల నేతలతో కో-ఆర్డినేషన్ మీటింగ్‌లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నియోజకవర్గాల వారీగా నమోదైన ఓటర్ల వివరాలను నేతలకు చంద్రబాబు వివరించారు. మూడు పార్టీలు కలిసి పని చేయడం వల్ల మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో 93 శాతం సీట్లు సాధించామని అంటూ.. రాష్ట్రాభివృద్ధి కోసం రేయింబవళ్ళు కష్టపడి పని చేస్తున్నామని, మన కష్టం ప్రజల్లోకి వెళ్లాలన్నారు.

కేంద్ర కేబినెట్ రాజధాని అమరావతి రైల్వేలైనుకు ఆమోదం తెలిపిందని, రూ.4,300 కోట్లతో గ్రామాల్లో అభివృద్ధి పనులను ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ప్రారంభించారని గుర్తుచేశారు. ప్రభుత్వంలో వుండి పనులు చేయడం ఎంత ముఖ్యమో... ఆ పనుల సమాచారాన్ని ప్రజలకు చేరవేయడం కూడా అంతే ముఖ్య మని చంద్రబాబు వివరించారు. నాలుగు నెలల్లో అమలు చేసిన పథకాలు, తీసుకున్న నిర్ణయాలను ప్రజలకు వివరించాలని, ప్రజల కోసం తీసుకొచ్చిన పాలసీలు, పథకాలపై చర్చ జరగేలా చూడాలని కోరారు. ప్రతి పట్టభద్రుడూ ఓటు నమోదు చేసుకోవాలని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేస్తూ.. ఇప్పటికే డీఎస్సీ ప్రకటించడం, ప్రైవేట్ రంగంలో పెట్టుబడులను తీసుకొచ్చేందుకు 6 పాలసీలు తెచ్చిన అంశాలనూ గుర్తుచేశారు. నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకుని జాబ్ ఫస్ట్ విధానంతో ఉద్యోగ కల్పనకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ఎన్డీయే ప్రభుత్వం అడుగు ముందుకేస్తోందని, ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధ రించేందుకు సర్వశక్తులూ ఒడ్డుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ క్షేత్ర స్థాయిలో ఉండి ఓట్లు నమోదు చేయించాలని, విజయవాడ వరద బాధితులకు ఎప్పుడూలేని విధంగా దెబ్బతిన్న ఒక్కో ఇంటికి రూ.25 వేల ఆర్థిక సాయం అందించామని, ఎవరూ ఊహిం చని స్థాయిలో సాయం అందించామన్నారు. నామినేటెడ్ పోస్టుల భర్తీపైనా చర్చిస్తున్నామని, అందరం కలిసికట్టుగా పనిచేసి శాశ్వతంగా ఎన్డీయే గెలిచేలా చూడాలన్నారు. త్వరలో జరగ బోయే రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో మంచి మెజారిటీ తో కూటమి అభ్యర్థులు గెలిచేలా నేతలు నియోజకవర్గాల్లో పని చేయాలని పార్టీ అగ్రనేత చంద్రబాబు పిలుపునిచ్చారు.

# పథకాలకు నిధుల కొరత రానివ్వం

- బీసీ సంక్షేమ మంత్రి ఎస్ సవిత
- వివిధ పథకాలపై అధికారులతో సమీక్ష



అమరావతి (చైతన్య రథం): బీసీ అభ్యున్నతికి సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యమిస్తున్నారని, వెనుకబడిన తరగతుల సంక్షేమ పథకాలకు నిధుల కొరత రానివ్వబోమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి మంత్రి ఎస్ సవిత స్పష్టంచేశారు. రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్‌లోని తన కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖాధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏయే పథకాలు అమలవుతున్నాయి... వాటి పురోగతి ఏస్థాయిలో ఉందో..? అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులపైనా ఆరా తీశారు. బీసీ భవనాలు, కాపు భవనాల ప్రగతితోపాటు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలపైనా చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. బీసీల అభివృద్ధికి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్నికల్లో బీసీల అభ్యున్నతికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చనున్నామన్నారు. బీసీ సంక్షేమ శాఖలో అమలు చేసే పథకాలను నిధులు కొరత రానివ్వబోమని మంత్రి స్పష్టం చేశారు.

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బీసీ-ఎ కులాల్లోని సంచార జాతుల కోసం చేపట్టబోయే పథకాలు గురించి అడిగి తెలుసున్నారు. సీడ్ పథకంతో సంచార జాతులకు ఎంతో మేలుకలుగుతుందన్నారు. ఈ పథకంపై బీసీ-ఎ గ్రూపులో అవగాహ కల్పించాలన్నారు. బీసీ హాస్టళ్లలో డైట్ బిల్లు కొంతమేర చెల్లించాలని, మిగిలిన బకాయిలను త్వరలోనే చెల్లిస్తామని మంత్రి భరోసా ఇద్చారు.

### 26 జిల్లాల్లోనూ డీఎస్సీ కోచింగ్ సెంటర్లు...

ఉద్యోగాల కల్పనలో బీసీ యువతకు వెన్నుదన్నుగా నిలిచే బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా కోచింగ్ నిర్వహిస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. త్వరలో జరగబోయే డీఎస్సీ పరీక్షకు సంబంధించి, 26 జిల్లా కేంద్రాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయలేదని, త్వరితగతిన ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా అన్ని ప్రవేశ పరీక్షలకు కోచింగ్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. నోటిఫికేషన్లు వచ్చినప్పుడు మాత్రమే కోచింగ్ సెంటర్లు నిర్వహించకుండా, దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ఆయా ఉద్యోగాలు, క్యాడర్‌ను బట్టి బీసీ యువతకు కోచింగ్ ఇచ్చే ఆలోచన ఉందన్నారు. ఉద్యోగ, ఉపాధి కల్పనలో బీసీ యువతకు ముఖ్యమంత్రి వెన్నుదన్నుగా ఉంటున్నారని మంత్రి సవిత స్పష్టం చేశారు.

### కేంద్ర పథకాలకు నిధుల కొరత రానివ్వం

గత జగన్ పాలనలో రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించకపోవడం వల్లే ఎన్నో కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోలేదని మంత్రి సవిత వెల్లడించారు. రాబోయే ఐదేళ్లలో కేంద్ర ప్రభుత్వమిచ్చే అన్ని పథకాలనూ వినియోగించుకోడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఏయే కేంద్ర ప్రభుత్వాలకు ఎంతమేర రాష్ట్ర వాటా చెల్లించాలో చెబితే, ఇవ్వడానికి సీఎం చంద్రబాబు సిద్ధంగా ఉన్నారన్నారు. బీసీలకు మేలు కలిగే పథకాలకు నిధులు కొరతరానివ్వబోమని మంత్రి సవిత స్పష్టంచేశారు. సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి పోలా భాస్కర్, డైరెక్టర్ మల్లికార్జున,గురుకులాల కార్యదర్శి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు పూర్తిస్థాయిలో ఉచిత ఇసుకకు చర్యలు



- వారం, పదిరోజుల్లో అందుబాటులోకి తీసుకొస్తాం
- ప్రభుత్వ నిర్ణయానికి అధికారులు సహకరించాలి
- ఆన్‌లైన్‌లో రాకపోతే ఆఫ్‌లైన్‌లో అందించాలి
- బోట్స్‌మ్యాన్ సొసైటీ సభ్యులకు బిల్లులు చెల్లిస్తాం
- గత ప్రభుత్వ పెండింగ్ బిల్లులపై చర్చించి నిర్ణయం
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు
- వాడపల్లి, ఔరాంగాబాద్ రీచ్‌లలో ఆకస్మిక తనిఖీలు

కొవ్వూరు(చైతన్యరథం): ప్రజలకు పూర్తిస్థాయిలో ఉచిత ఇసుక అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి, తూర్పుగోదావరి జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మండలంలో వాడపల్లి, ఔరాంగాబాద్ ఇసుక రీచ్‌లను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. బోట్స్ మ్యాన్ సొసైటీ సభ్యులతో సమస్యల పై చర్చించారు. త్వరితగతిన చెల్లింపుల కోసం ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. నదీ ప్రవాహం తగ్గిన వెంటనే ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి తీసుకురావడం జరుగు తుందని వివరించారు. ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే ఇసుకను ఉచితంగా ప్రజలకు అందించే విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఇష్టానుసారం ఇసుక దోపిడీ చేసిందన్నారు. నేషనల్ ట్రిబ్యునల్, పొల్యూషన్ కం ట్రోల్ బోర్డ్ అభ్యంతరాలు ఉండటం వల్ల కొన్ని ఇసుక ర్యాంపులను ప్రారంభించలేకపో యామని చెప్పారు. ఆ కారణంగానే ప్రారంభించిన ఇసుక ర్యాంపులపైనే ఒత్తిడి ఉండటం క్షేత్రస్థాయి పరిశీలనలో గమనించడం జరిగిందని పేర్కొన్నారు. బోట్స్‌మ్యాన్ సొసైటీ సభ్యు లతో తీసుకువచ్చే ఇసుకను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండే విధంగా, సమస్యను పరిష్కరించి వినియోగదారులకు అందించే విధంగా చర్యలు తీసుకోవ డం జరుగుతుందన్నారు. ఇంకా గోదావరిలో, అటు కృష్ణానదిలో వరద ప్రభావం ఉందని దీనిని అధిగమించి వినియోగదారులకు పూర్తిస్థాయిలో ఇసుకను అందజేస్తామన్నా రు. ఓపెన్ రీచ్‌లు కూడా ప్రారంభమైతే వినియోగదారుల డిమాండ్ తగ్గట్టుగా అందరికీ అందుబాటులో ఇసుక ఉంటుందనే విషయాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. వినియోగ దారులకు డిమాండ్‌కు అనుసరించి ఇసుకను అందుబాటులో ఉండేలా రెవెన్యూ, ఇరిగేషన్, మైన్స్ అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని ఆదేశించడం జరిగిందని చెప్పారు.

### అందుబాటులో ఇసుక రీచ్‌లు

గత ప్రభుత్వం రూ.30 వేల కోట్ల నుంచి రూ.40 వేల కోట్లను ఇసుకపై అక్రమ ఆదా యాన్ని సమకూర్చుకుందన్నారు. నేడు ఉచిత ఇసుక అందించాలన్న ప్రభుత్వ నిర్ణయానికి అందరూ సహకరించాలని మంత్రి కోరారు. వినియోగదారులు వారి అవసరాలకు అనుగు ణంగా ట్రాక్టర్లు, ఎడ్లబండ్లపై ఇసుకను ఉచితంగా తీసుకువెళ్లొచ్చని, ఈ విధానానికి అను గుణంగా క్షేత్రస్థాయిలో అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరద నీరు తగ్గిన తర్వాత మరో వారం, పదిరోజుల్లో ఓపెన్ రీచ్‌లను పూర్తిస్థాయిలో ఇసుకను అందుబాటు లోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. సముద్ర తీరప్రాంతంలో 50 కి.మీ దూరంలో ఇసుకను తవ్వేందుకు ఎన్జీటీ వారి ఉత్తర్వుల మేరకు అనుమతులు లేవన్నారు. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు అవసరమైన ఇసుక కొవ్వూరు, రాజమండ్రి నుంచి వినియోగదా రులకు అందుబాటులో ఉందని తెలిపారు. ఇసుక రీచ్‌లను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చేలా కలెక్టర్, మైన్స్ శాఖకు ఆదేశాలు జారీచేయడం జరిగిందని చెప్పారు. ప్రజలకు పూర్తిస్థాయిలో ఉచిత ఇసుకను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆ దిశగా ప్రతిరోజు ఇసుక ర్యాంపులను పరిశీలించడం జరుగుతుందని వివరించారు.

### పెండింగ్ బిల్లులపై చర్చించి నిర్ణయం

గత ప్రభుత్వంలో తవ్విన ఇసుకకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బోట్స్ మ్యాన్ సొసైటీలకు అక్టోబర్ 13 నుంచి రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించేలా అధికారులను స్పష్టంగా ఆదేశించడం జరి గిందన్నారు. ఇసుకను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే వారు రాకపోతే ఆఫ్‌లైన్‌లో వచ్చిన వారికి అందించేలా అధికారులు సహకరించాలన్నారు. వాడపల్లి ఇసుక ర్యాంపు ద్వారా ప్రతిరోజు 5 వేల టన్నులు బయటకు వెళ్లే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ ప్రక్రియను కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. దీనివల్ల డిమాండ్ తగ్గి సరఫరా పెరుగుతుంద ని మంత్రి స్పష్టం చేశారు. అన్ని రీచ్‌లలో ఇసుకను మార్కెట్‌లోకి పంపించడం వల్ల డిమాం డ్ తగ్గి సరఫరా పెరుగుతుందని, తద్వారా బ్లాక్ మార్కెటింగ్‌ను కూడా నిరోధించవచ్చునని పేర్కొన్నారు. తనిఖీల్లో ఆయన వెంట జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఎమ్మెల్యేలు ముప్పిడి వెంక టేశ్వరరావు, బత్తుల బలరామకృష్ణ, జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, ఆర్డీవో కృష్ణ నాయక్, రాణి సుస్మిత, మైన్స్ ఏడీ డి.ఫణిభూషణ్ రెడ్డి, పోలవరం సీఈ నరసింహమూర్తి, ఇరిగేషన్ ఎస్ఈ జి.శ్రీనివాసరావు, కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# పరిశ్రమలకు నైపుణ్య యువతను అందిస్తాం




- సీడ్ యాప్ సంస్థ చైర్మన్ దీపక్‌రెడ్డి
- శిక్షణ, ఉపాధిపై కార్యాలయంలో వర్క్‌షాప్

విజయవాడ(చైతన్యరథం): పరిశ్రమలతో రాష్ట్ర యువతను మమేకం చేసే లక్ష్యంతో వారికి శిక్షణ అందించి మెరుగైన ఉపాధితో మంచి జీవితాలను అందించేందుకు ఏపీ ఉపాధి కల్పన వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ (సీడ్ యాప్) కృషి చేస్తుందని సంస్థ చైర్మన్ దీపక్‌రెడ్డి గున పాటి తెలిపారు. ఎనిమిది సెక్టార్లవారితో ఎన్టీఆర్ పరిపాలనా భవనం లోని సీడ్ యాప్ కార్యాలయంలో శుక్ర వారం యువతకు శిక్షణ, ఉపాధిపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈసందర్భంగా దీపక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమలకు అవసరమైన శిక్షణ, నైపుణ్యం కలిగిన యువతను అందించేందుకు సీడ్ యాప్ సన్నద్ధంగా ఉందన్నారు. ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఉద్దేశించిన అత్యాధు నిక ఆరు విధానాల రూపకల్పనలో సీడ్ యాప్ ఉందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల ను స్థాపించే వారికి స్కిల్డ్ యువతను అంది స్తామన్నారు. దీనివల్ల రాష్ట్రంలోని యువత కు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు వస్తా యన్నారు. ప్రస్తుత కాలంలో, భవిష్యత్‌లో నూ పరిశ్రమల డిమాండ్లకు అవసరమైన వారి కోసం నైపుణ్యాభివృద్ధి కార్యకలాపా లను ప్లాన్ చేయడానికి ఇది సరైన సమయమన్నారు.

సీడ్ యాప్ ఎగ్జిక్యూటివ్ డైర్మన్ కె.శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ 2005 నుంచి వివిధ నైపుణ్యాభివృద్ధి పథకాలను రాష్ట్రంలో అమలు చేయడంలో సీడ్ యాప్ సంస్థ విజయవంతమైన ట్రాక్ రికార్డ్‌ను కలిగి ఉందన్నారు. ప్రస్తుతం భారతదేశ ప్రభుత్వ చొరవతో 'దీన్ దయాళ్ ఉపాధ్యా య' అమలులో రాష్ట్రం దేశంలోనే అగ్ర స్థానంలో ఉందన్నారు. సెక్టార్ స్కిల్ కౌన్సి ల్స్,లెదర్, ఫర్నిచర్/ఫిట్టింగ్స్, ఫుడ్‌ఇండస్ట్రీ, కెపాసిటీ/స్కిల్ ఇనిషియేటివ్, రత్నాలు/ ఆభ రణాలు, హస్తకళలు, గృహకార్మికులు, దివ్యాంగులు, క్రీడలకు సంబంధించిన అధి కారులతో ఈ వర్క్‌షాప్ జరిగింది. వివిధ రంగాల్లో శిక్షణాకార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు.

శిక్షణ, ఉత్పత్తి కేంద్రాలుగా ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ సెంటర్‌ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయడంకోసం వివరణాత్మక చర్చలుకూడా జరిగాయి. శిక్షణ,నాలెడ్జ్ పార్టనర్‌షిప్ సహ కారం కోసం సీడ్ యాప్ లెదర్, సెక్టార్ స్కిల్ కౌన్సిల్, ఫర్నిచర్ /ఫిట్టింగ్స్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్‌తో ఒక అవగాహన ఒప్పందం జరిగింది. ఈ వర్క్‌షాపులో సీడ్ యాప్ సంస్థ సిబ్బంది, డీడీ యూజీకే వై ప్రాజెక్ట్ ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీల ప్రతి నిధులు, పలు పరిశ్రమల నిపుణులు పాల్గొన్నారు.

# సరస్వతీ పవర్‌లో అటవీ భూములు ఉన్నాయా?

- పర్యావరణ అనుమతులు ఏ విధంగా పొందారు?
- పరిశీలించి నివేదిక ఇవ్వాలని పవన్‌కళ్యాణ్ ఆదేశం

మంగళగిరి(చైతన్యరథం): పల్నాడు జిల్లా దాచేపల్లి, మాచవరం మండలాల్లో సరస్వతీ పవర్ సంస్థకు చెందిన భూముల్లో అటవీ భూములు ఏవైనా ఉన్నాయా? ఉంటే వాటి విస్తీర్ణం ఎంత ఉందో నివేదిక ఇవ్వాలని అటవీ శాఖ అధికారులను, పల్నాడు జిల్లా యం త్రాంగాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ మంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశించారు. ఈ సంస్థకు 1515.93 ఎకరాల్లో ప్రకృతి సంపద, వాగులు, వంకలు, కొండ భూములు ఉన్నాయనే వార్తలు వెలుగుచూసిన క్రమంలో ఆయన అధికార యంత్రాంగంతో చర్చించా రు. ఆ సంస్థకు చెందిన భూముల్లో ప్రభుత్వ భూములు, జలవనరులు ఏ మేరకు ఉన్నా యో తెలియచేయడంతో పాటు, అటవీ భూములు ఎంత విస్తీర్ణంలో ఉన్నాయో సమగ్రంగా పరిశీలించి నివేదికలు ఇవ్వాలని స్పష్టం చేశారు. వాగులు, వంకలు, కొండలు ఉన్నందున ఆ సంస్థకు పర్యావరణ అనుమతులు ఏ విధంగా పొందారో తెలియచేయాలని పీసీబీకి ఆదేశాలు ఇచ్చారు. ఈ అంశంపై అటవీ, రెవెన్యూ, పీసీబీ ఉన్నతాధికారులతో త్వరలో సమీ క్షించాలని నిర్ణయించారు.



# దూసుకుపోతున్న ఏపీ

- పెట్టుబడులకు గమ్యస్థానంగా రాష్ట్రం
- సీఎం బ్రాండ్ ఇమేజ్‌జే అందుకు కారణం
- రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యం
- 20 లక్షలమందికి ఉద్యోగాలు, ఉపాధి
- ఆరు పాలసీలే.. సరికొత్త ప్రగతి చక్రాలు
- అమరావతి, పోలవరానికి నిధులు..
- రైల్వే, జాతీయ రహదారుల అభివృద్ధి
- రాష్ట్రంలో ఆస్తుల విలువ పెరుగుతోంది..
- 2029 నాటికి పేదలందరికీ పక్కా ఇళ్లు
- మీడియాతో గృహ నిర్మాణ మంత్రి కొలుసు




అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్‌తో ఏపీ పెట్టుబడులకు గమ్యస్థానమైందని గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. దాదాపు రూ.30లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించేలా, 20లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశలు కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పరిశ్రమలు, ఎంఎస్ఎంఇ, ఫుడ్, గ్రీన్‌ఎనర్జీ, ప్రైవేటు పార్కులు, ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించిన ఆరు నూతన పాలసీల వైపు దేశ విదేశీ పారిశ్రామికవేత్తలు ఆసక్తిగా చూస్తున్నారన్నారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో గాడితప్పిన వ్యవస్థలన్నింటినీ ట్రాక్‌లో పెడుతూ.. రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో పరుగులు పెట్టించేందుకు సీఎం అహరహం కృషి చేస్తున్నారన్నారు. సీఎంగా బాధ్యతలు స్వీకరించడంతోనే పోలవరానికి నిధులను మంజూరు చేయించడంలో ఘనవిజయాన్ని సాధించారన్నారు. వచ్చే రెండు మూడేళ్లలో పోలవరం పూర్తవుతుందన్న నమ్మకాన్ని ప్రజల్లో కల్పించారన్నారు. రాజధాని అమరావతి మొన్నటివరకూ మిథ్యగా మారిందని, చంద్రబాబు బాధ్యతలు స్వీకరించడంతోనే నిధులు సాధించి అమరావతి అభివృద్ధి పనులు మొదలు పెట్టడం నూతనోత్సాహమేనని మంత్రి కొలుసు వ్యాఖ్యానించారు. రానున్న రెండు మూడేళ్లలో రాజధాని అమరావతి అంతర్జాతీయ ప్రమాణాలతో గొప్ప కేపిటల్ సిటీగా మారుతుందనే భరోసాని,విశ్వాసాన్ని ముఖ్యమంత్రి కల్పించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో రైల్వే, జాతీయ రహదారుల అభివృద్ధికై కేంద్రం నుండి పెద్దఎత్తున నిధులు మంజూరు చేయించారన్నారు. రాష్ట్రంలో రైల్వే ప్రాజక్టుల అభివృద్ధికై రూ.9,138కోట్లు, జాతీయ రహదారుల అభివృద్ధికై రూ.6,280కోట్లను రాష్ట్రానికి కేంద్రం మంజూరు చేసిందన్నారు.రాష్ట్రంలో చేపట్టిన అమరావతి, పోలవరం, రైల్వే, జాతీయ రహదారుల అభివృద్ధి పనుల ఫలితంగా సామాజిక ఆర్థికాభివృద్ధి ఎంతో గొప్పగా జరిగి భవిష్యత్తు ఎంతో ఉజ్వలంగా ఉంటుందనే ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు.

### 2029 నాటికి నిరుపేదలకు శాశ్వత ఇళ్లు

రాష్ట్రంలో ఏ నిరుపేదా తనకు ఇల్లు లేదనే మాట అనకుండా.. 2029 నాటికి నిరుపేదలందరికీ శాశ్వత గృహాలు నిర్మించాలని సీఎం ఆదేశించారన్నారు. ఆ ఆదేశాలకు అనుగుణంగా గృహ నిర్మాణ కార్యక్రమాలు పెద్దఎత్తున చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు.ప్రధాన మంత్రి ఆవాస్ యోజన -2 మార్గదర్శకాలకు అనుగుణంగా 2025నుంచి 2029 మధ్య కాలంలో రాష్ట్రంలో పెద్దఎత్తున శాశ్వత గృహాలను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పిఎంఏవై-2 క్రింద లబ్ధిదారులకు మరింత మేలు కలిగే విధంగా యూనిట్ కాస్టును పెంచాలని, లబ్ధిదారులకు ఎటువంటి గ్యారెంటీ లేకుండా మంజూరు చేసిన గృహాన్నే సెక్యూరిటీగా పెట్టుకుని బ్యాంకులు రుణాలిచ్చేలా చర్యలు తీసుకోవాలని సీఎం కేంద్రాన్ని కోరారన్నారు. ఒకవైపు అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడంతో పాటు ప్రజాసంక్షేమ కార్యక్రమాలకూ పెద్దపీటవేస్తూ తమ ప్రభుత్వం ముందుకెళుతుందని మంత్రి కొలుసు వ్యాఖ్యానించారు. సామాజిక భద్రతా పింఛన్లను రూ.3వేల నుండి 4 వేలకు పెంచడం, ఈనెల 31 నుంచి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రారంభించడం, గత ప్రభుత్వం రైతులకు ఎగ్గొట్టిన ధాన్యం బకాయిలను చెల్లించడం తదితర సంక్షేమ కార్యక్రమాలను తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో అమలు చేస్తున్నట్లు చెప్పారు. అయితే వ్యక్తిగత కక్షలతో చెడురు మదురుగా రాష్ట్రంలో జరిగే దురదృష్ట సంఘటనలను ప్రభుత్వానికి ఆపాదిస్తూ బురద చల్లే విధంగా గత పాలకుడు ప్రయత్నించడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో లక్షలఎకరాల వ్యవసాయ,పట్టణ భూములు ఉన్నాయని, గత ప్రభుత్వ హయాంలో వాటి విలువ ఎంతో దిగజారి ఎన్నో లక్షల కోట్లను ప్రజలు నష్టపోయారన్నారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రిపై ఉన్న విశ్వాసం,భరోసాతో రాష్ట్రంలో ఆస్తుల విలువలు భారీస్థాయిలో పెరిగాయని మంత్రి కొలుసు పార్థసారథి వ్యాఖ్యానించారు.

# పర్యాటకంలో ఆధ్యాత్మికానందం!

- ప్రతి వారాంతంలో పుణ్యక్షేత్రాల యాత్ర
- ఉమ్మడి గోదావరిలో నేటినుంచి ప్రారంభం
- యాత్రీకులకు సౌలభ్యంగా ఏర్పాట్లు పూర్తి
- ప్రకటించిన పర్యాటక మంత్రి కందుల దుర్గేష్

అమరావతి (చైతన్య రథం): యాత్రికుల హృదయాలు, మనస్సులకు ఆధ్యాత్మిక సాంత్వన అందించేందుకు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఒకరోజు ఆధ్యాత్మిక ప్రయాణ పర్యాటక ప్యాకేజీని శనివారం నుంచి ప్రారంభిస్తున్నట్టు పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈమేరకు ఒక ప్రకటన విడుదలచేస్తూ..ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శాసనసభలో పలువురు ఎమ్మెల్యేల సూచనలమేరకు వారాంతంలో ఉమ్మడి తూర్పుగోదావరిలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలు, పంచారామ క్షేత్రాలను కలిపేలా ఒకరోజు టూర్ ప్యాకేజీని ప్రవేశపెట్టామన్నారు. ప్రారంభోత్సవంలో తనతోపాటు ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ, టూరిజం శాఖ ఉన్నతాధికారులు, బోర్డ్ డైరెక్టర్లు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ టూర్ ప్యాకేజీ వివరాలు వెల్లడించారు. పర్యాటకానికి ముఖద్వారమైన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తొలుత అత్యంత ప్రసిద్ధి చెందిన పురాతన క్షేత్రమైన కోరుకొండ స్వయంభూ శ్రీలక్ష్మీ నర్సింహస్వామి దేవస్థానం దర్శించిన అనంతరం రత్నగిరికొండపై వెలసి భక్తుల కొంగు బంగారంగా నిలిచిన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామి దేవాలయ దర్శనం, తర్వాత పితృముక్తి క్షేత్రంగా, పాదగయ తీర్థంగా పేరొందిన పిఠాపురం శ్రీ కుక్కుటేశ్వరస్వామి ఆలయం దర్శించిన పిమ్మట విశాలమైన ప్రాకారాలతో,చాళక్యుల శిల్పకళా నైపుణ్యంతో అలరారుతూ పంచారామ క్షేత్రాల్లో ఒకటైన సామర్లకోటలోని శ్రీ చాళుక్య కుమారరామ శ్రీ భీమేశ్వరస్వామి ఆలయాన్ని యాత్రికులు దర్శించుకొంటారని తెలిపారు. సామర్లకోట దేవాలయంలో మధ్యాహ్నం అన్న ప్రసాదాలు స్వీకరించిన అనంతరం అత్యంత ప్రాచీన మహిమాన్విత శివలింగ క్షేత్రం ద్రాక్షారామంలోని భీమేశ్వరస్వామి ఆలయాన్ని యాత్రికులు సందర్శిస్తారని తెలిపారు. తర్వాత కోనసీమ తిరుపతిగా, ఏడు శనివారాల వెంకన్న దేవుడిగా భక్తులచే కీర్తి పొంది విశేషంగా ఆకట్టుకుంటున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని యాత్రికులు సందర్శించేలా ఒక రోజు టూర్ ప్యాకేజీని నిర్ణయించామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. అక్టోబర్ 26నుంచి బస్సులు పర్యాటకులకు అందుబాటులోకి రానున్నాయని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.

రాజమహేంద్రవరంలోని సరస్వతీ ఘాట్ వద్ద పర్యాటక శాఖకు సంబంధించిన సమాచార మరియు రిజర్వేషన్ కేంద్రం వద్ద ప్రతి శనివారం ఉదయం 6 గంటలకు బయలుదేరే పర్యాటకుల బస్సు కోరుకొండ,అన్నవరం, పిఠాపురం, సామర్లకోట, ద్రాక్షారామం, వాడపల్లి ఆలయాల మీదుగా రాత్రి 7.00 గంటలకు రాజమహేంద్రవరంలోని హేవలాక్ బ్రిడ్జి దగ్గర పుష్కర్ ఘాట్‌కు చేరుకుంటుందన్నారు. అక్కడే పవిత్ర గోదావరి నదికి కన్నుల పండువగా హారతి ఇచ్చే ప్రాంతంలో మంత్రముగ్ధ దృశ్యాలను భక్తులు తిలకించేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు. భక్తులు అధ్యాత్మిక ప్రపంచంలో మునిగితేలేలా కార్యక్రమం పూర్తయిన అనంతరం 7.30 గంటలకు తిరిగి రాజమహేంద్రవరంలోని ఏపీటీడీసీకి చెందిన ఇన్ఫర్మేషన్ అండ్ రిజర్వేషన్ కౌంటర్ కార్యాలయం వద్దకు భక్తులను చేరవేస్తామన్నారు. ఇంతటితో యాత్ర సమాప్తమవుతుందన్నారు.వివరాలకు యాత్రికులు ఐఆర్‌ఓను సంప్రదించాలని తెలిపారు.



18మంది సీటింగ్ సామర్థ్యంతో బయలుదేరే బస్సు ఆద్యంతం ప్రకృతి రమణీయత దృశ్యాల నడుమ ప్రయాణించేలా ప్రణాళిక రూపొందించామని దుర్గేష్ తెలిపారు. టూరిజంశాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెడుతున్న ఈ ఆధ్యాత్మిక యాత్ర భక్తులకు మానసికోల్లాసాన్ని కలిగించి అధ్యాత్మిక భావనను పెంచుతుందని భావిస్తున్నామని మంత్రి అభిప్రాయపడ్డారు. ఈమేరకు పర్యాటక శాఖ సన్నాహాలు చేస్తుందని వెల్లడించారు. భక్తుల కోరిక మేరకు 18మంది సమూహంతో పర్యాటక శాఖను సంప్రదిస్తే ప్రయాణం ఏర్పాటు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. పెద్దలకు రూ.1000, 3-10 ఏళ్లలోపు చిన్నారులకు రూ.800 టూర్ ఛార్జీగా నిర్ణయించామన్నారు.ప్రకృతి రమణీయత, ఆధ్యాత్మిక కలయికతో కూడిన టూర్ ప్యాకేజీని యాత్రికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కందుల దుర్గేష్ కోరారు. ఆధ్యాత్మిక భావంతోపాటు సాంస్కృతిక, చారిత్రాత్మిక ప్రదేశాలకు మరింత వెలుగులు అద్దడమే టూర్ ప్యాకేజీ ముఖ్యోద్దేశమని పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## సభ్యత్వ నమోదు, నామినేటెడ్ పదవులపై ఫోకస్

### ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి(చైతన్యరథం): టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై శుక్రవారం ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతలతో సమీక్షించారు. నామినేటెడ్ పదవుల భర్తీ, పార్టీ బలోపేతంపైనా



చర్చిస్తున్నారు. శనివారం ఉదయం టీడీపీ సభ్యత్వ కార్యక్రమాన్ని చంద్రబాబు ప్రారంభించనున్నారు. రూ.100 సభ్యత్వంతో రూ.5లక్షల బీమా సౌకర్యం కల్పించనుంది. అలాగే రెండో దఫా నామినేటెడ్ పదవుల భర్తీపైనా కసరత్తు ప్రారంభించా రు. మొదటి దశలో ఇచ్చిన 21 నామినేటెడ్ పదవులకు రెట్టింపుసంఖ్యలో రెండో జాబితా ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సాధ్యమైనంత త్వరగా రెండో జాబితా ప్రకటిం చేందుకు మూడు గంటల పాటు సుదీర్ఘంగా నేతలతో చంద్రబాబు చర్చిస్తున్నారు. కూటమి పక్షాలతో కూడా సంప్రదింపులు జరుపుతున్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికి సము చిత స్థానం కల్పించేలా వివిధ మార్గాల ద్వారా వచ్చిన సమా చారాన్ని విశ్లేషిస్తున్నారు.

## ఆ రైల్వేలైన్ రాష్ట్రానికి వరం

### కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు: ఎంపీ కేశినేని శివనాథ్

విజయవాడ (చైతన్య రథం): అమరావతి రైల్వేలైన్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడంపై ప్రధాని నరేంద్రమోదీ, రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్, ఇందుకోసం కోసం కృషిచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ.. రాజధాని ప్రాంతానికి దేశంలోని పలు



ప్రాంతాలతో కనెక్టివిటీ పెరిగేలా రూ.2,245 కోట్లతో 57 కిలోమీటర్ల రైల్వేలైన్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలపటం రాష్ట్రానికి భారీ ప్రోత్సాహమన్నారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నెరవేర్చడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణానికి కేంద్రం రూ.15 వేల కోట్లు ప్రకటించటం, ఇప్పుడు రూ.2,245 కోట్లతో రైల్వేలైన్‌కి గ్రీన్ సిగ్నల్ ఇవ్వటం శుభపరిణామని పేర్కొన్నారు. అమరావతితోపాటు వెనుకబడిన ప్రాంతలైన మైలవరం, నందిగామ కూడా కలిసేలా రైల్వేలైన్ వుండటం ఆ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని చిన్ని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు కృషి, ప్రధానమంత్రి మోదీ సహకారంతో అమరావతి నిర్మాణం, రాష్ట్రాభివృద్ధి పురోగమనంలో పయనిస్తుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం అమరావతి విధ్వంసంతోపాటు అమరావతి రైల్వే లైన్‌ను ఐదేళ్లు పూర్తిగా తొక్కిపెట్టిందన్నారు. సీఎంగా చంద్రబాబు చేసిన కృషివల్లే కేంద్రంలో ఈ ప్రాజెక్టుకి ఆమోదం లభించిందని ఆ ప్రకటనలో ఎంపీ శివనాథ్ పేర్కొన్నారు.

## కనకదుర్గమ్మను దర్శించుకున్న మంత్రి నారాయణ

విజయవాడ(చైతన్యరథం): పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పి.నారాయణ శుక్రవారం కేంద్ర హడ్కో అధికారులతో కలిసి కనక దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఈఓ కె.ఎస్.రామారావు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు.
నారాయణ వెంట హడ్కో సీఎండీ సంజయ్ కులశ్రేష్ఠ, డీసీపీ ఎం.నాగరాజ్, రీజినల్ చీఫ్ బి.ఎస్.ఎ. మూర్తి తదితరులు ఉన్నారు. అమ్మవారి దర్శనానంతరంవారికి వేదపండితులు ఆశీ ర్వచనం అందజేశారు. అనంతరం ఈవో అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు.



అమరావతి నిర్మాణానికి రూ.11వేల కోట్ల ఆర్థిక సహాయ ప్యాకేజీపై హడ్కో ఛైర్మన్ సంజయ్ కుల్‌శ్రేష్ఠతో సానుకూల చర్చలు జరిగాయి. రాజధాని నగరంలో 10 ఎకరాల స్థలంలో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్‌ను అభివృద్ధి చేసేందుకూ హడ్కో ఆసక్తిని వ్యక్తం చేయడం సంతోషించదగ్గ విషయం -అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం తన 'ఎక్స్' వాల్‌పై పోస్టు చేశారు. సంజయ్ కుల్‌శ్రేష్ఠ నేతృత్వంలోని హడ్కో ప్రతినిధి బృందం శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమైంది. రాజధాని నగరం అమరావతి అభివృద్ధిపై ఇరువర్గాల మధ్య చర్చలు సాగాయి. ఇదిలావుంటే.. సచివాలయంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తోనూ హడ్కో ఛైర్మన్ సంజయ్ కుల్‌శ్రేష్ఠ భేటీ అయ్యారు. విద్యుత్ రంగానికి సంబంధించిన పలు అంశాలపై మంత్రితో చర్చించిన సంజయ్, ఏపీలో ప్రస్తుతం కొనసాగుతున్న విద్యుత్‌రంగ ప్రాజెక్టులపై ఆసక్తిని ప్రదర్శించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏపీ విద్యుత్ రంగం కొత్తపుంతలు తొక్కుతుందని ప్రశంసించారు. డిస్కంలకు కావాల్సిన ఆర్థిక సాయాన్ని అందించేందుకు సంజయ్ సుముఖత వ్యక్తం చేయడం గమనార్హం. నాణ్యమైన విద్యుత్ అందించేందుకు క్షేత్రస్థాయిలో సబ్ స్టేషన్ల నిర్మాణానికి హడ్కో ఆర్థిక సాయం చేయడానికి ఆసక్తి చూపుతోంది. ప్రస్తుతం పెండింగ్‌లోవున్న విద్యుత్‌రంగ ప్రాజెక్టులకు ఫండింగ్ ఇచ్చేందుకు తాము సిద్ధమేనని ఛైర్మన్ సారథ్యంలోని హడ్కో ప్రతినిధి బృందం హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఇప్పటికే అమరావతి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించేందుకు హడ్కో ముందుకు రావడం తెలిసిందే.



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని శుక్రవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీపీఎస్సీ ఛైర్‌పర్సన్ రిటైర్డ్ ఐపీఎస్ అధికారి అనూరాధ.

# మహా మోసాలు! భారీ భూకబ్జాలు!!

- సమస్యలు పరిష్కరించమంటూ 'ప్రజావేదిక'కు అర్జీలు
- తానేటి వనిత పేరుచెప్పి రూ.10 లక్షల దోపిడీ
- రిగ్గింగ్‌ను అడ్డుకున్నందుకు తెదేపా నేతలపై రౌడీషీట్
- వైసీపీ తమను రోడ్డున పడేసిందంటూ ఏఎన్‌ఎంల గోడు
- అక్రమ కేసుల నుంచి రక్షించమంటూ టీడీపీ నేతల వేదన
- బాధితుల గోడును ఓపికగా విన్న మంత్రి గొట్టిపాటి
- సమస్యలను పరిశీలించి తగురీతిన పరిష్కారానికి హామీ

అమరావతి (చైతన్యరథం): కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో లేఖరిగా పనిచేస్తున్న దాసరి స్టాలిన్ తమవద్ద రూ.10 లక్షలు తీసుకుని మోసం చేశాడని, డబ్బు అడుగుతుంటే చంపేస్తామని బెదిరిస్తున్నాడంటూ ఏలూరు జిల్లా ఏలూరుకు చెందిన భలే నరసరాజు వాపోయాడు. తనకు న్యాయం చేయాలంటూ శుక్రవారం మంగళగిరి తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావేదిక'లో అర్జీ సమర్పించాడు. తానేటి వనిత తనకు అక్క అవుతుందని, సబ్ రిజిస్ట్రార్ల యూనియన్ అధ్యక్షుడు బావ అవుతాడని నమ్మబలికి.. మోసం చేశాడని అర్జీలో పేర్కొన్నాడు. తమ కూతుళ్లకు చెందాల్సిన ఆస్తిని రిజిస్ట్రేషన్ చేయిస్తానని నమ్మబలికి ఈ దారుణానికి పాల్పడినట్టు 'ప్రజావేదిక'లో వినతులు స్వీకరించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డిల వద్ద బోరుమన్నాడు. తగురీతిన సమస్యను పరిశీలించి పరిష్కరిస్తామని మంత్రి, ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

2024 ఎన్నికల్లో రిగ్గింగుకు పాల్పడుతున్న వైసీపీ నేతలను అడ్డుకున్నందుకు.. తమమీద రౌడీషీట్ ఓపెన్ చేయించారంటూ దర్శి నియోజకవర్గం బొట్లపాలానికి చెందిన బత్తిన శ్రీకాంత్, బొట్ల వెంకటేశ్వరరావు, బత్తిన వెంకట నరేంద్రబాబు, రాఘవలు మంత్రి గొట్టిపాటికి సమర్పించిన అర్జీలో ఆవేదన వ్యక్తం చేశారు. అన్యాయంగా తమపై పెట్టిన రౌడీషీట్‌ను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, ఏపీ గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందచేశారు.గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు అర్జీలిచ్చినా పట్టించుకోలేదని.. పదోన్నతులతోపాటు ఇతర సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.

అనంతపురం జిల్లా రాప్తాడు మండలం పుల్లలరేవుకు చెందిన పిసి పెద్దన్న అర్జీనిస్తూ.. ప్రభుత్వోద్యోగాలు ఆశచూపించి రాజశేఖర్ రెడ్డి, నిరంజన్‌రెడ్డి అనే వ్యక్తులు తనవద్ద రూ.12లక్షలు తీసుకుని మోసం చేశారన్నారు. డబ్బులడిగితే కులం పేరుతో దూషిస్తూ కొడుతున్నారని.. ఆడపిల్లల తండ్రిగా తన బాధను అర్థం చేసుకుని తనకు న్యాయం చేయాలని అర్జీలో కోరారు. ప్రకాశంజిల్లా కనిగిరి మండలం వంగపాడు గ్రామానికి చెందిన కాకర్ల కొండయ్య, కాకర్ల శ్రీనివాసులు అర్జీనిస్తూ.. తమ తండ్రి పేరిటవున్న పొలాన్ని వేర్వొకరికి



కట్టబెట్టేందుకు అధికారులే రికార్డులు తారుమారుచేసి అన్యాయానికి పాల్పడుతున్నట్టు పేర్కొన్నారు. ఫోటోలు మార్చేసి పాసుపుస్తకాలు పుట్టిస్తున్న అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలావుంటే, తమ సమస్యల పరిష్కారం కోరుతూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సభ్యులు మంత్రికి వినతిపత్రం సమర్పించారు.వైసీపీ ప్రభుత్వం రద్దుచేసిన దివ్యాంగుల పింఛన్లను పునరుద్ధరించాలని, ప్రభుత్వం, ఆప్కాస్ ద్వారా ఏనియామకాలు చేపట్టినా దివ్యాంగులకు రోస్టర్ పాటించాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వర్కర్లుగా పనిచేస్తున్న దివ్యాంగులను రెగ్యులర్ చేయాలని, 2019 కంటే ముందు వివాహమైన దివ్యాంగులకు వివాహ ప్రోత్సాహం అందించాలని కోరారు.

నెల్లూరుజిల్లా వింజమూరు మండలం వందిగుట్టకు చెందిన షేక్ షాహిన్ అర్జీని సమర్పిస్తూ.. తన భర్త మరణించిన సమయంలో ఇంట్లోని పాస్ పుస్తకాలు దొంగిలించిన తన మరిది.. భూమిని మరొకరికి కౌలుకు ఇచ్చాడని, అడిగితే చంపేస్తానని బెదిరిస్తున్నాడని వాపోయారు. తనకు న్యాయం చేయాలంటూ అర్జీలో విజ్ఞప్తిచేశారు. ప్రకాశంజిల్లా సంతనూతలపాడు మండలం గుమ్మళంపాడు సర్పంచ్ సుబ్బారావు అర్జీని సమర్పిస్తూ.. తమ గ్రామంలో బీసీలకు ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వైసీపీ ప్రభుత్వం తొలగించిన తమకు మళ్లీ ఉద్యోగావకాశాలు కల్పించాలంటూ 203మంది ఏఎన్‌ఎంలు విజ్ఞాపనా పత్రాన్ని సమర్పించారు. గత 22ఏళ్లుగా ఏఎన్‌ఎమ్‌లుగా పనిచేస్తున్న తమను గత ప్రభుత్వం అన్యాయంగా తొలగించిందన్నారు. బాధితులంతా దళిత బడుగు బలహీన వర్గాలవారేమేనని, దీనిపై కోర్టులకు వెళ్లినా న్యాయం జరగలేదని ఆందోళన వ్యక్తంచేశారు.ఏఎన్‌ఎంల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని మంత్రి గొట్టిపాటికి వినతిపత్రం సమర్పించారు.విజయనగరంజిల్లా గరివిడి మండలం కోసూరు గ్రామానికి చెందిన అప్పలనాయుడు అర్జీనిస్తూ..వారసత్వంగా వచ్చిన భూమిని వైసీపీ నేతలు ఆక్రమించుకుని కబ్జా చేయడమే కాదు, తమపై అక్రమ కేసులు బనాయించారని ఆవేదనవ్యక్తం చేశారు. దీనిపై విచారించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. విజయనగరం జిల్లా గరివిడి మండలం కోసూరు గ్రామవాసి సూర్యనారాయణ విజ్ఞప్తి చేస్తూ.. గుండె ఆపరేషన్ చేయించుకున్న తనను వైసీపీ నేతలు అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని, కేసులను పరిష్కరించి, తనను ఇబ్బందిపెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఏపీ జెన్ కో, ఏపీ ట్రాన్స్ కో, మరియు డిస్కాంలలో ఏళ్లతరబడి పనిచేస్తున్న 25వేలమంది కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు కార్మికులు విజ్ఞప్తిచేశారు.

పోలవరం ప్రాజెక్ట్ ముంపునకు గురవుతున్న పట్టాభూమికి కొత్తగా అవార్డు నోటిఫికేషన్ ఇచ్చి నష్టపరిహారం ఇప్పించాలని చింతూరు మండలం చింతూరుకు చెందిన సోమక నారాయణరావు విజ్ఞప్తి చేశాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ నిరుద్యోగ ఉపాధ్యాయులు విజ్ఞప్తిచేస్తూ.. పాఠశాల విద్య ఉన్నత పాఠశాలల్లో డ్రాయింగ్ మరియు క్రాఫ్ట్ మరియు మ్యూజిక్ ఉపాధ్యాయుల నియామకాన్ని 2024 డీఎస్సీద్వారా చేపట్టాలని విజ్ఞప్తిచేస్తూ అర్జీ సమర్పించారు. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి.. అర్హులైన బాధితులకు తగురీతిన పరిష్కారం చూపిస్తామని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి హామీ ఇచ్చారు.





పంట కాల్వ కబ్జాపై

## పవన్ సీరియస్

**తక్షణ పునరుద్ధరణకు డిప్యూటీ సీఎం ఆదేశం**

**కదిలిన అధికార యంత్రాంగం**

అమరావతి (చైతన్యరథం): పిఠాపురం నియోజక వర్గంలోని కోలంక గ్రామంలో పంట కాల్వను కబ్జా చేసిన ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీరియస్ అయ్యారు. ఈ అంశంపై రెవెన్యూ, పంచాయతీరాజ్, జలవనరుల శాఖ అధికారులతో మాట్లాడారు. 60 ఎకరాలకు సాగు నీరు వెళ్ళే పంట కాల్వను లేఔట్ కోసం కబ్జాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని ఆదేశించారు. తక్షణమే పంట కాల్వను పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. గతంలో సర్వే చేసినా.. ఎందుకు ఆక్రమణలు తొలగించలేదని అధికారులను నిలదీశారు. రాజకీయ వత్తిళ్లకు తలొగ్గవద్దని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. 'ఎవరు తప్పు చేసినా... నాతో సహా ఉపేక్షించవద్దు. చట్టం, నిబంధనలకు అనుగుణంగా వెళ్ళాలి' అని అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించిన మాటలను అధికారులకు గుర్తు చేశారు. డిప్యూటీ సీఎం ఆదేశాలతో అధికార యంత్రాంగం కదిలింది. కోలంక గ్రామంలో గ్రావెల్‌తో పంట కాల్వను పునరుద్ధరించే పనులను మొదలుపెట్టారు. పంట కాల్వ పూర్వస్థితికి తీసుకువచ్చే పనులు చేస్తున్నారు.

## ఇసుకపై సీనరేజీ రద్దు

**ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం**

అమరావతి (చైతన్య రథం): ఏపీలో ఉచిత ఇసుక పాలసీ- 2024లో సీనరేజ్ ఛార్జిని మాఫీ చేస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీచేసింది. ఈమేరకు గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా జీవోను విడుదల చేశారు. ఉచిత ఇసుక పాలసీపై 21న జరిగిన సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. దీంతో ఎటువంటి రుసుం చెల్లించకుండానే నిర్మాణ అవసరాలకు ఇసుకను తీసుకువెళ్లేలా ఆదేశాల్లో పేర్కొంది. నిర్మాణ రంగంపల్ల ఉపాధి ఆదాయం పెరుగుతున్నందున ఉచిత ఇసుక పూర్తిస్థాయిలో అమలుకు చర్యలు చేపట్టినట్టు జీవోలో పేర్కొంది. దీనిలో భాగంగా సీనరేజ్ ఫీజు, మెరిట్ అన్ శాండ్, డీఎంఎఫ్ మాఫీకి చర్యలు చేపట్టినట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. స్థానికంగా ఇసుక లభ్యత రవాణా పెరుగుతుందని ప్రభుత్వం తెలిపింది. ఇసుక బ్లాక్ మార్కెటింగ్ నివారించేలా విజిలెన్స్‌ను సైతం పటిష్ఠం చేయాలని నిర్ణయించింది. ఇసుక లభ్యతను పెంచేలా ప్రస్తుత ఇసుక పాలసీలో మార్పులు, చేర్పులు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఉచిత ఇసుకపై ఉన్న పన్నులు, స్వయంగా ఇసుక తవ్వకం, తరలింపు, ఇసుక లభ్యంకాని జిల్లాల్లో స్టాక్ యార్డులు ఏర్పాటు చేయాలని సూచించింది. విజిలెన్స్ మానిటరింగ్‌పై విధివిధానాలను మార్పులు చేసింది. ఇసుక అక్రమంగా తరలిపోకుండా జీపీఎస్, చెక్ పోస్టుల వద్ద తనిఖీలకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.



**రైల్వే స్టేషన్‌లో సాదాసీదా ప్రయాణికుడిలా...**

ఈ ఫొటోలో ఉన్న వ్యక్తిని చూశారా.. ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా సాధారణ ప్రయాణికుడిలా రైలు కోసం వేచి చూస్తున్నారు. ఆయన ఎవరో కాదు సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి. విశాఖ వెళ్లేందుకు శుక్రవారం విజయవాడ రైల్వేస్టేషన్‌లో సాధారణ ప్రయాణికుడిలా రైలు కోసం వేచి చూస్తుండగా కెమెరా క్లిక్ మనిపించింది.

## విశాఖ ఖ్యాతిని మరింత పెంచేలా

# అభివృద్ధి ప్రణాళికలు

- భోగాపురం విమానాశ్రయాన్ని అందుబాటులోకి తెస్తాం
- మెట్రో కారిడార్, రోడ్ల విస్తరణకు కార్యాచరణ సిద్ధం చేస్తాం
- మరిన్ని పరిశ్రమలు ఇక్కడికి వచ్చేలా చర్యలు తీసుకుంటాం
- కాలుష్య నివారణకు కఠినమైన నిబంధనలు అనుసరించాలి
- సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి
- జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో వివిధ అంశాలపై సమీక్ష



విశాఖపట్టణం(చైతన్యరథం): విశాఖపట్టణం మహానగరం ఖ్యాతిని మరింత పెంచేలా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని, సరైన కార్యాచరణతో ముందుకెళ్లాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి సూచించారు. ఆర్థికంగా రోజురోజుకూ ఎదుగుతున్న విశాఖనగర గౌరవాన్ని, ప్రతిష్ఠతను కాపాడుకునేలా సమష్టిగా కృషిచేద్దామని పిలుపునిచ్చారు. జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టరేట్ సమావేశంపు హాలులో శుక్రవారం అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలుష్య నివారణకు తగిన మార్గాలను అన్వేషిస్తూ... పరిశోధనలు చేసి నిబంధనలను కఠినతరం చేయాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు.ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. లక్ష్యాలకు అనుగుణంగా రూల్ పొజిషన్ ప్రకారం పనిచేసే అధికారులకు మద్దతుగా ఉంటామని చెప్పిన ఎంపీ శ్రీభరత్ మాటలను సమర్థిస్తూ మంత్రి హామీ ఇచ్చారు. ఇది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని పేర్కొన్నారు. ఎక్కువగా సైక్లోన్లు వచ్చే ప్రాంతం కాబట్టి విశాఖ మహానగరం పరిరక్షణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలన్నారు. ముందుగా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ జిల్లాలో చేపట్టబోయే ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు వినూత్న చర్యలు చేపడుతున్నామని, దానిలో భాగంగా గస్తీ పెంచి డ్రోన్లను వినియోగిస్తున్నామని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం సాయంతో సైబర్ నేరాలను అదుపు చేశామని, చాలా అంశాల్లో మంచి ఫలితాలు సాధించామని వివరించారు. వీఎంఆర్‌డీఏ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ మాస్టర్ ప్లాన్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.దేశంలోనే అత్యధికంగా ఆదాయ వనరులు కలిగిన నగరం మరింత అభివృద్ధికి అన్నిరకాల అవకాశాలు ఉన్నాయి. అభివృద్ధి జరగాలంటే పరిశ్రమలు రావాలని, జీవీపీ పెరగాలని దానికి సమష్టి కృషి అవసరమన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని వీలైనంత త్వరలోనే అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. పంచ గ్రామాల సమస్యకుకూడా శాశ్వతపరిష్కారం తీసుకొద్దామని పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతుల కోసం 25ఎకరాల్లో క్రీడా మైదానం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుందని తెలిపారు. దీని కోసం రూ.200 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు. అలాగే దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమల్లోకి వస్తుందని తెలిపారు. అధికారులు స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధనలో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. సీఎస్ఆర్ నిధులతో కేజీహెచ్‌లో ఓపీ బ్లాక్‌ను అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్‌కు మంత్రి సూచించారు. సమావేశంలో జీఎంఆర్ గ్రూప్ ప్రతినిధులు ఇచ్చిన ప్రజెం టేషన్‌లో విశాఖ నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకునేందుకు సులువుగా ఉండేలా రోడ్లను అభివృద్ధి చేయాలని కోరారు. ఇప్పుడున్న జాతీయ రహదారి 16, రాష్ట్ర రహదారిని విస్తరించాలని సూచించారు. నాగ్‌పూర్ డబుల్ డెక్కర్ మోడల్‌లో రోడ్లు వేయాలని, బీచ్ రోడ్డును అనుసంధానం చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్థానిక ఎంపీ శ్రీభరత్ స్పందిస్తూ ప్రస్తుత జాతీయరహదారిని విస్తరించాలంటే మెట్రో ప్రాజెక్టు కారిడార్ ఓ కొలిక్కిరావాలని, అప్పుడే సమాంతరంగా పనులు చేద్దామని అభిప్రాయపడ్డారు. బీచ్ రోడ్డును అనుసంధానం చేస్తే వాహనాల వేగం పెరుగుతుందని, ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. పరిపాల నాపరమైన అంశాల్లో అధికారులు త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని, కాలయాపన చేయరాదని పేర్కొన్నారు. యాక్టివ్‌గా ఉండేవారికి ప్రోత్సాహం, డల్‌గా ఉండేవారిపై చర్యలు ఉంటాయని వ్యాఖ్యా నించారు. ఇలాంటి వారిపై ప్రత్యేకపరిశీలన, చర్యలు ఉండాలని కలెక్టర్‌కు సూచించారు. రుషికొండ సమీపంలోని కొత్తగా వేసిన రోడ్డును ఓపెన్ చేయాలని మంత్రిని కోరారు. దీని వల్ల పర్యాటకం పెరుగుతుందని పేర్కొన్నారు. ఏపి గాజువాక ప్రాంతంలో కన్వెన్షన్ డీడ్, 22ఏ భూముల విషయంలో సడలింపులు ఇవ్వాల్సిఉందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రస్తావించారు.

గంగవరం పోర్టు నిర్వాసితులకు పరిహారం, ఉద్యోగాల కల్పన, జెట్టీ నిర్మాణం అంశాలను దృష్టికి తీసుకెళ్లారు. పోర్టులో ఉంచే నిల్వలపై కెమికల్ స్ప్రేయింగ్‌చేయాలని, దీనిపై పరిశోధన చేయాలని పేర్కొన్నారు. పొల్యూషన్ బోర్డుమెంబర్ సెక్రటరీ విశాఖలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పంచవటి భూస్వాములకు పరిహారం, ఇళ్లపట్టాల మంజూరు, నిర్మాణాల విషయంలో ఉన్న సమస్యలను కూడా ప్రస్తావించారు.

## రాష్ట్రంలో అతిసార పాపం జగన్‌రెడ్డిదే

**మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి**

విశాఖపట్నం(చైతన్యరథం): రాష్ట్రంలో అతిసారా పాపం జగన్‌దేనని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ధ్వజమెత్తారు. విశాఖ టీడీపీ కార్యాలయంలో శుక్రవారం కూటమి నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీని వాసరావు, ఎంపీ భరత్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఐదేళ్లు పంచాయతీల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్‌కు నిధులు ఇవ్వలేదు.. లోకేష్ గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో విధ్వంసం జరి గిందని, విశాఖలో ఏ ప్రాంతాన్నీ వదలకుండా కబ్జాలు చేశారని మండిపడ్డారు. ఐదేళ్లలో ఏయూలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన వైసీపీ పాపాలను కూటమి ప్రభుత్వం ప్రక్షాళన చేస్తుందని స్పష్టం చేశారు. కూటమి



విజయానికి మూడు పార్టీల కార్యకర్తలు త్యాగాలు చేశా రు..కష్టపడి పనిచేసిన వారందరికీ న్యాయం చేస్తామని తెలిపారు. అమరావతితో పాటు అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని చెప్పారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ నుంచి భీమిలికి వచ్చే రహదారిని అభివృద్ధి చేస్తామని వివరించారు. నాపై నమ్మకంతో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి విశాఖ జిల్లా బాధ్యతలు అప్పగించారని, నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిల బెట్టుకుంటానని తెలిపారు.

# 29 నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లకు బుకింగ్స్

- దీపావళి రోజు నుంచి డెలివరీ ప్రారంభం
- ఎల్‌పీజీ కనెక్షన్, రేషన్‌కార్డు, ఆధార్ అర్హత అర్హత
- ప్రతి ఏడాది ప్రభుత్వంపై రూ.2,684.75 కోట్ల భారం
- అయిల్ కంపెనీలకు అడ్వాన్స్‌గా రూ.894.92 కోట్లు
- బుక్ చేసుకున్న 24 గంటల్లో పట్టణ ప్రాంతాలు... 48 గంటల్లో గ్రామీణ ప్రాంతాల్లో డెలివరీ
- డెలివరీ అయిన 48 గంటల్లో ఖాతాల్లో నగదు
- మార్చి 31, జూలై 31, నవంబరు 30 లోపు...
- వినియోగదారులు మూడు సిలిండర్లు పొందవచ్చు
- పథకం అందకుంటే 1967 టోల్ ఫ్రీకి ఫిర్యాదు చేయవచ్చు
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి
- పథకం అమలుకు విధి విధానాలపై ఉత్తర్వులు జారీ



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో అర్హులైన వారందరికీ దీపావళి రోజు నుండే మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్టు పౌరసరఫరాలు శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నాల్గో బ్లాక్ ప్రచార విభాగంలో మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఉచిత గ్యాస్ సిలిండర్లకు సంబంధించి మార్గదర్శకాలను, విధి విధానాలను నిర్దేశిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేస్తున్నట్టు తెలిపారు. ఈనెల 31న దీపావళి రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు లాంచనంగా పథకాన్ని ప్రారంభిస్తారని, అవెంటనే ప్రతిఇంటికీ మొదటి గ్యాస్ సిలిండర్ డెలివరీ చేయడం జరుగుతుందని వివరించారు. ఎల్‌పీజీ కనెక్షన్, తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఈ పథకానికి అర్హతగానిర్ణయించినట్టు చెప్పారు.రాష్ట్రంలో 1.55 కోట్ల గ్యాస్ కనెక్షన్లు, 1.47 రేషన్‌కార్డులు ఉన్నాయని, వీరిలో అర్హులందరికీ పథకం వర్తింపచేయడం జరుగుతుందన్నారు. ఈపథకం అమలుకు ప్రతి ఏడాది ప్రభుత్వంపై రూ.2,684.75కోట్ల మేర భారం పడుతుందన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్నా సరే ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్టు తెలిపారు.

### 29 నుంచి బుకింగ్, 31 నుంచి పంపిణీ

ఈ పథకం అమలులో భాగంగా ఈనెల 29 నుంచి గ్యాస్ బుకింగ్స్ ప్రారంభం అవుతాయి. గ్యాస్ బుకింగ్ చేసుకోగానే ఒక ఎస్ఎంఎస్ సంబంధిత లబ్ధిదారుని ఫోన్ నెంబరుకు వెళుతుంది. గ్యాస్ బుక్ చేసుకున్న 24 గంటల్లో పట్టణ ప్రాంతాల్లో, 48 గంటల్లో గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేయడం జరుగుతుంది. అదేవిధంగా గ్యాస్ సిలిండర్ డెలివరీ చేసిన 48 గంటల్లోనే డీబీటీ విధానం ద్వారా లబ్ధిదారుల ఖాతా లోని నేరుగా రాయితీ సొమ్ము జమ చేయడం జరుగుతుందని వివరించారు. ప్రభుత్వం అందజేసే మూడు ఉచిత సిలిండర్లలో మొదటి సిలిండర్ మార్చి 31లోపు, రెండో ది జూలై 31 లోపు, మూడోది నవంబరు 30 లోపు ఎప్పుడైనా పొందవచ్చని చెప్పారు. ఈ పథకం అమలు కు ఏడాదిని మూడు బ్లాక్ పీరియడ్లుగా పరిగణించడం జరుగుతుందని, మొదటి బ్లాక్ పీరియడ్ ఏప్రిల్ 1 నుంచి జూలై 31 వరకు, రెండో బ్లాక్ పీరియడ్ ఆగస్టు 1 నుంచి నవంబరు 31వరకు, మూడో బ్లాక్ పీరియ డ్‌ను డిసెంబరు 1 నుంచి మార్చి 31వరకు పరిగణిం చడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం అమల్లో లబ్ధిదారులకు ఏమన్నా సమస్యలు ఎదురైతే టోల్ ఫ్రీ నెంబరు 1967కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని వివరించారు. ఈపథకం అమలుకు సంబంధించి ఇప్పటికే మూడు ఆయిల్ కంపెనీలతో మాట్లాడటం జరిగిందని, ఆయిల్ కంపెనీలు, ప్రభుత్వం దగ్గర ఉన్న డాటాను అనుసంధా నిస్తూ ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈపథకం అమలుకు ఆయిల్ కంపెనీలకు అడ్వాన్స్‌గా ఈనెల 29న రూ.894.92 కోట్లను చెక్కురూపేణా చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 1.55గ్యాస్ కనెక్షన్లలో కేవలం 9.65లక్షల గ్యాస్ కనెక్షన్లకు మాత్రమే ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం వర్తిస్తుందని చెప్పారు.

### స్థిరీకరణ కమిటీతో ధరల నియంత్రణ

కాకినాడలో 52 వేల మెట్రిక్ టన్నుల్లో 27 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పీడీఎస్ రైస్‌గా గుర్తించడం జరిగిందని,ఇందుకు సంబంధించి 11మందిపై కేసులు నమోదుచేయడం జరిగిందని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే చెల్లింపులుచేయడం జరుగుతుందని, ఇప్పటి వరకు 147మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 24గంటల్లోపే డబ్బు చెల్లించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా ధరల స్థిరీకరణకు ఒక కమిటీని ముఖ్యమంత్రి వేయడం జరిగిందన్నారు. ఈ కమిటీకి పౌరసరఫరాల శాఖ మంత్రి ఛైర్మన్‌గా, ఆర్థిక,ఆరోగ్య, వ్యవసాయ శాఖల మంత్రులు సభ్యులుగా ఉంటారని తెలిపారు.

ఈ కమిటీ ఏర్పాటైన తర్వాత కందిపప్పు ధరను రూ.180 నుంచి రూ.160, ఆ తర్వాత రూ.150లకు తగ్గించే విధంగా హోల్‌సేల్ డీలర్లతో మాట్లాడటం జరిగిందన్నారు. ఎవరూ ఊహించని విధంగా రేషన్ డిపోల ద్వారా కిలో కందిపప్పు కేవలం రూ.67లకే అందజేయడం జరుగుతుందన్నారు. పామాయిల్‌పై ఉన్న కస్టమ్స్ డ్యూటీని కేంద్రం 7శాతం నుంచి 27శాతానికి పెంచిన నేపథ్యంలో రూ.92 ఉన్న దాని ధర దాదాపు రూ.130లకు పెరిగిందన్నారు. అయితే తమ కమిటీ చొరవతో రూ.110లకు తగ్గించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,300 అవుట్ లెట్స్ ద్వారా ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఉల్లిపాయలు, టమోటా ధరలను నియంత్రించేందుకు మార్క్‌ఫెడ్ సహకారంతో రాయితీపై తక్కువ ధరలకే అన్నికేంద్రాల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద అర్హులైన వారందరికీ 2029వరకూ ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేసే విధంగా ప్రధాని మోదీ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.

అయితే రాష్ట్రంలో తెల్లకార్డుల్లో 60శాతం కార్డులకు మాత్రమే ఈపథకం వర్తిస్తుందని, మిగిలిన 40శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పౌర సరఫరాలశాఖ కమిషనర్, కార్యదర్శి వీరపాండ్యన్, పౌరసరఫరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

తిరుమల(చైతన్యరథం): తిరుమల శ్రీవారిని శుక్రవారం కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు దర్శించుకున్నారు. అనంతరం ఆలయం బయట విలేకరులతో మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం వచ్చాక తిరుమలలో శాస్త్రబద్ధంగా కార్యక్రమాలు జరు గుతున్నాయని.. శ్రీవారి భక్తులు ఆనందంగా ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో రాష్ట్రంలో అభివృద్ధి గాడిలో పడిందని పేర్కొన్నారు. రూ.2245 కోట్లతో అమరావతికి రైల్వేలైన్ మంజూరు అయిందని, ఇప్పటికే అమరావతికి రూ.15వేల కోట్లు, పోలవరానికి రూ.12,200 కోట్ల నిధులకు ఆమోదం లభించినట్టు చెప్పారు. నాలుగు నెలల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్టు వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని, ప్రధాని మోదీ అందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.

## వరద బాధితులకు మరో రూ.2.5కోట్లు

విజయవాడ(చైతన్యరథం): నగరంలో వరద బాధితులు మరో 1501 మందికి ప్రభుత్వం రూ.2.5 కోట్ల పరిహారం విడుదల చేసింది. వారి ఖాతాల్లో శుక్రవారం నగదు జమ చేసింది. ఇందులో బ్యాంకు ఖాతాలు యాక్టివ్‌లో లేని కారణంగా 143 మందికి పరిహారం జమ కాలేదని అధికారులు గుర్తించారు. వీరికి సంబంధించి మరోసారి బ్యాంకు వివరాలు తీసుకుని పరిహారం అందజేయనున్నారు. బ్యాంకు అకౌంట్లు అందుబాటులో లేని మరో 256 మంది అర్హుల వివరాలను ఆయా సచివాలయాలు, ప్రభుత్వ వెబ్‌సైట్ ద్వారా వెల్లడించ నుంది. బ్యాంక్ అకౌంట్ వివరాలు అందించి వారు కూడా పరిహారం పొందవచ్చని అధికారులు వెల్లడించారు. అర్హులైన ప్రతిఒక్కరికీ పరిహారం అందించాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పరిహారం పంపిణీ అనంతరం ముఖ్యమంత్రి కార్యాలయానికి సమాచారం అందించారు.

## మెట్లమార్గంలో వెళ్తున్నారా?

### భక్తులకు జాగ్రత్తలు చెప్తూ తితిదే సూచనలు

తిరుమల(చైతన్యరథం): తిరుమలకు కాలి నడకన వచ్చిన భక్తుల్లో కొందరు అస్వస్థతకు గురైన సంఘటనలు ఇటీవల చోటుచేసుకోవడంతో.. తిరుమల తిరుపతి దేవస్థానం అలెర్ట య్యింది. కాలి నడకన వచ్చి శ్రీవారిని దర్శించుకోవాలనుకుంటున్న భక్తులకు జాగ్రత్తలతో కూడిన పలు సూచనలు చేసింది. ఆరోగ్య సమస్యలున్న వాళ్ళు మెట్లమార్గాన్ని ఎంచుకోవద్దని సూచించింది. ఒకవేళ రావాల్సి వస్తే, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? వైద్య సదు పాయాలు ఎక్కడెక్కడ అందుబాటులో ఉన్నాయి? అన్న విషయాలను తితిదే శుక్రవారం ప్రకటించింది. 60 ఏళ్లుదాటిన వృద్ధులు, మధుమేహం,అధిక రక్తపోటు, ఉబ్బసం, మూర్ఛ, కీళ్ల వ్యాధులున్న భక్తులు తిరుమలకు కాలినడకన రావడం మంచిదికాదని సూచించింది. ఊబకాయంతో బాధపడుతున్న భక్తులు, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు తిరుమల కొండకు నడకదారిన రావడం శ్రేయస్కరం కాదంటూ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.తిరుమల కొండ సముద్రమట్టానికి చాలా ఎత్తులో ఉండటం కారణంగా ఆక్సిజన్‌స్థాయి తక్కువగా ఉంటుంది. కాలినడకన రావడం చాలా ఒత్తిడితో కూడుకున్న విష యం కాబట్టి గుండె సంబంధిత వ్యాధులు, ఉబ్బసవ్యాధిని తీవ్రతరం చేసే అవకాశముంది. భక్తులు తదనగుణంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తితిదే సూచించింది.



తిరుమలలో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన తితిదే ఈవో శ్యామలరావు

దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న భక్తులు వారి రోజువారి మందులు వెంట తెచ్చుకోవాలని, కాలి నడకన వచ్చే భక్తులకు ఏమైనా సమస్యలు ఎదురైతే అలిపిరి కాలిబాట మార్గం లోని 1500 మెట్టు, గాలి గోపురం, భాష్యకార్ల సన్నిధి వద్ద వైద్య సహాయం పొందవచ్చని సూచించింది. తిరుమలలోని అశ్వినీ ఆస్పత్రి, ఇతర వైద్యశాలల్లో 24/7 వైద్య సదుపాయం అందుబాటులో ఉందని,దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధిగ్రస్తు లకు అత్యవసర పరిస్థితుల్లో తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో డయాలసిస్ సౌకర్యం కల్పిస్తున్నామని తితిదే విడుదల చేసిన సూచనల్లో పేర్కొంది.

## కర్నూలు క్యాన్సర్ ఆసుపత్రిని అందుబాటులోకి తెస్తాం

- ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా ఇక్కడే అత్యున్నత వైద్యం
- పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్



కర్నూలు(చైతన్యరథం): రాష్ట్రస్థాయి క్యాన్సర్ ఆసుపత్రి వైద్యసేవలను ప్రజలకు అందుబాటు లోకి తీసుకొస్తామని పరిశ్రమలు,వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్‌శాఖ మంత్రి టీ.జీ. భరత్ తెలిపారు. కర్నూలు మెడికల్ కాలేజీ ఆవరణలోని రాష్ట్ర స్థాయి క్యాన్సర్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, అధికారులతో శుక్రవారం మంత్రి పరిశీలించారు. ఆయా విభాగాలను సందర్శించి తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. పూర్తి స్థాయిలో వైద్యసేవలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వైద్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2019జనవరిలో సీఎం చంద్రబాబు క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి శంకు స్థాపన చేశారన్నారు. ప్రస్తుతం పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు సీఎం చంద్ర బాబు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రితో మాట్లాడుతు న్నట్లు చెప్పారు.రాష్ట్రస్థాయి క్యాన్సర్ ఆసుపత్రిలో అత్యున్నతమైన వైద్యసేవలు ప్రజలకు అందేలా అన్నివిధాలా చర్యలుతీసుకుంటామని వివరించారు. రోగులు వైద్యంకోసం ఇతర రాష్ట్రాలకు వెళ్ల కుండా ఇక్కడే ఉచితంగా వైద్యం అందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

# సమాజం సిగ్గుపడుతోంది!

- తల్లీ చెల్లిని బజారుకీడ్చిన అనైతిక చరిత్ర జగన్‌ది
- నైతిక విలువలకు తిలోదకాలిచ్చిన దుర్మార్గుడు..
- ధనదాహంతో కుటుంబ వ్యవస్థనే అగౌరవపర్చాడు
- ఆస్తికోసం తల్లిని, చెల్లిని వీధికి లాగడం దారుణం
- జగన్‌పై విరుచుకుపడిన పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల



అమరావతి(చైతన్యరథం): ధన దాహంతో కుటుంబ వ్యవస్థను జగన్‌రెడ్డి అగౌరవపర్చడమే కాదు, తల్లిని చెల్లిని వీధికి లాగిన దుర్మార్గం క్షమించరానిదని తెలుగు దేశంపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజ మెత్తారు. జగన్ తన సొంత కుటుంబం పట్ల వ్యవహరి స్తున్న తీరును ప్రస్తావిస్తూ.. నైతిక విలువల్లేని వ్యక్తిగా జగన్‌ను అభివర్ణించారు. షర్మిలకు కట్టుదిట్టమైన రక్షణ కల్పించాలని..లేదంటే ఆమె ప్రాణాలకు ముప్పు ఉండొ చ్చన్నారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వర్ల మాట్లాడారు. 'దోపిడీ ఆస్తుల పంపకంలో దుష్ట సాంప్రదాయానికి జగన్‌రెడ్డి తెరలేపాడు. భారత కుటుంబ వ్యవస్థను ప్రపంచమంతా గౌరవవిస్తుంటే, ఆ విలువలకు జగన్‌రెడ్డి తిలోదకాలి చ్చాడు.జగనన్న వదిలిన బాణాన్నంటూ ఆనాడు షర్మిల ప్రచారం చేసింది. ఆ బాణమే నేడు జగన్ గుండెల్లో గుచ్చుకుంది. జగన్‌రెడ్డిని చూసి విజయమ్మ ప్రాణభయంతో పారిపోయారని ప్రజలు అనుకుంటున్న మాట లను పక్కన పెట్టలేం. మీ బంగారం మంచిదైతే.. స్వర్ణ కారులు ఏం చేయగలరు జగన్‌రెడ్డి?' అని వర్ల వ్యంగ్య బాణాలు వేశారు.'జగన్‌రెడ్డి వద్ద 8లక్షల 32వేల కోట్లు అక్రమ ఆస్తులు ఉన్నట్లు ప్రజల వాక్కు. 2004లో జగన్‌రెడ్డి తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వేసిన ఎన్నికల అఫిడవిట్‌లో చూపిన ఆస్తి రూ.1.76 కోట్లు. 2009లో చూపింది రూ.2.6 కోట్లు మాత్రమే.జగన్‌రెడ్డి 2004లో కోటి 73లక్షలు, 2009 ఎన్నికల్లో 38 కోట్లు, 2011 ఉపఎన్నికలో 390.73 కోట్లు, 2019 ఎలక్షన్‌లో రూ.500కోట్లు, 2024ఎన్నికల్లో 757.65కోట్లు చూపించారు. ఇతనులువుగా కోట్లకు పడగలెత్తడం ఎలా సంభవం? టాటా,బిర్లా,అంబానీల ఆస్తులు కూడా ఈ నిష్పత్తిలో పెరగలేదే? మీకు ఎలా సాధ్యమైంది జగన్‌రెడ్డి? ప్రశ్నిస్తున్న ప్రజలకు సమాధానం చెప్పండి.ఇబ్బడి ముబ్బడిగా పెరిగిన ఆస్తులపై ప్రజలకు ధైర్యంగా వాస్తవాలు చెప్పగలరా? అని వర్ల ప్రశ్నించారు.

బహిరంగంగా 16 కంపెనీలు... రహస్యంగా 50కి పైగా సూట్‌కేస్ కంపెనీలకు ఎలా అధిపతి అయ్యారని వర్ల రామయ్య జగన్‌ను నిలదీశారు. వేలాది ఎకరాలు, బెంగళూరు, ఇడుపులపాయతో పాటు పలు రాష్ట్రాల్లో ఉన్న ప్యాలెస్‌లు ఎలాకట్టారో చెప్పాలన్నారు. సీబీఐ 43 వేల కోట్లు అన్యాక్రాంతం చేశారని ఛార్జ్ షీట్ వస్తే.. ఆ నేరం నేను చేయలేదని మీరు ఎందుకు సమాధానం చెప్పలేదు జగన్‌రెడ్డి? అని వర్ల ప్రశ్నించారు. అక్రమఆస్తులు కనుకే కుటుంబ వ్యవస్థను రోడ్డుకీడ్చి.. తల్లీ చెల్లి అన్న ఇంగితం లేకుండా ఇబ్బందులు పెడుతున్నావని జగన్‌ను దుయ్యబట్టారు. 'పుష్కరకాలం బెయిల్ మీదున్న వ్యక్తి కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకు తిరుగుతుంటే న్యాయవ్యవస్థ దేశ ప్రజలకు ఏ సమాధానం చెబుతుంది? సామన్యప్రజల విషయంలో ఒకరకంగా.. ఆర్థిక ఉగ్రవాదులు,అవినీతి సొమ్ముతో రాజకీయాలను ఏలుతున్న ఉగ్రవాదులపట్ల కోర్టులుఎందుకు మరోలా వ్యవహరిస్తున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారని వర్ల రామయ్య ప్రస్తావించారు. దేశంలోనే అత్యధిక ఆస్తులున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అంటూ ది ప్రింట్, ఏడీఆర్‌వంటి సంస్థలు చెప్పడాన్ని వర్ల గుర్తుచేశారు. భారతదేశంలో అత్యంత ధనవంతులైన ముఖ్యమంత్రిగా ఎలా రూపాంతరం చెందారో రాష్ట్ర ప్రజలకు జగన్ సమాధానం చెప్పాలని వర్ల డిమాండ్ చేశారు. 'మీ సంపాదనపై సుప్రీంకోర్టే ఆశ్చర్యం వ్యక్తం చేయడం నిజం కాదా జగన్‌రెడ్డి? ఇసుక, మైన్స్, గంజాయి, ల్యాండ్స్, స్మార్ట్ మీటర్స్, కోవిడ్ మందుల కొనుగోలు, భారతి సిమెంట్స్‌కు కట్టబెట్టిన దోపిడీలు అన్నీ కలిపి 8 లక్షల కోట్లు పైనేనని ప్రజలు అనుకుంటున్నారు. తల్లిని చెల్లిని బజారుపాలు చేసిన మీరు ఇంకో మహిళకు న్యాయం చేస్తానంటే రాష్ట్రంలో ఏ మహిళా నమ్మదు. వాసిరెడ్డి పద్మతో సహా' అని పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఎద్దేవా చేశారు.

# గుండె గొంతుకలో.. షర్మిల!

- జగన్ బాగోతాన్ని బయటపెడుతూ బహిరంగ లేఖ
- నిజాలు బయటపెట్టే ప్రయత్నమేనని వివరణ
- సంచలనం సృష్టిస్తోన్న 3పేజీల బహిరంగ లేఖ
- జగన్ దుర్మార్గ స్వరూపానికి ఈ లేఖ పరాకాష్ట
- తల్లినీ, చెల్లినే ముంచేసిన ఘనత జగన్‌రెడ్డిదే..

అమరావతి(చైతన్యరథం): మాజీ సీఎం జగన్‌రెడ్డిపై వైఎస్ షర్మిల మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. వైఎస్సార్ అభిమానులకు 3 పేజీల బహిరంగ లేఖ రాస్తూ.. వైఎస్ అభిమానులకు వాస్తవాలు తెలియజేసే ప్రయత్నంలో భాగమే బహిరంగ లేఖ అని పేర్కొన్నారు. 'ఈరోజు(శుక్రవారం) పొద్దున సాక్షి పత్రిక చూశాను. సాక్షి మీడియా జగన్‌రెడ్డి చేతిలోవుంది. ఏదైనా నమ్మించగలరు. అందుకే వైఎస్సార్ అభిమానులకు వాస్తవాలు తెలియజేసే ప్రయత్నం చేస్తున్నా. అమ్మ వైఎస్ విజయమ్మ, నాన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గురించి పుస్తకం రాశారు. అందులో నాన్నగురించి ప్రత్యేకంగా ఒక మాట రాశారు. 'రాజశేఖర్‌రెడ్డిగారికి లోకమంతా ఒకెత్తయితే.. తన బిడ్డ షర్మిల ఒకెత్తు అని. నాన్నకు నేనంటే ప్రాణం. నన్ను ఎప్పుడూ ఆడపిల్ల కదా అని చిన్నచేసో, తక్కువ చేసో చూడలేదు. నాన్న బతికి ఉన్నన్ని రోజులూ ఒకే మాట అనేవారు. 'నా' నలుగురు గ్రాండ్ చిల్డ్రన్ నాకు సమానమని.

### మనుమలకు సమాన వాటా.. వైఎస్సార్ మ్యాండేట్

వైఎస్సార్ స్థాపించిన అన్ని కుటుంబ వ్యాపారాల్లో నలుగురు గ్రాండ్‌చిల్డ్రన్‌కు సమాన వాటా ఉండాలి. రాజశేఖర్‌రెడ్డి స్థాపించినవన్నీ కుటుంబ వ్యాపారాలే. అవి జగన్‌రెడ్డికి సొంతం కాదు. కుటుంబ వ్యాపారాలకు అతను 'గార్డియన్' మాత్రమే. ఇది రాజశేఖర్‌రెడ్డి మ్యాండేట్. ఆయన బిడ్డలమైన మాకు, భార్యకు, కేవీపీ రామచంద్రరావు, వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి సహా సన్నిహితులందరికీ స్పష్టంగా తెలిసిన విషయమిది. అంటే., సరస్వతి, భారతి సిమెంట్స్, సాక్షి మీడియా, క్లాసిక్ రియాలిటీ, యలహంక ప్రాపర్టీ.. ఇలాంటివన్నీ నలుగురు గ్రాండ్ చిల్డ్రన్‌కు సమాన వాటా ఉండాలన్నది వైఎస్ఆర్ మ్యాండేట్.

### జగన్ చెబుతున్నవన్నీ కుటుంబ ఆస్తులే..

ఒక్క సండూర్ వినా.. రాజశేఖర్‌రెడ్డి బతికున్నంత వరకు ఒక్క ఆస్తి పంపకం కూడా జరగలేదు. వైఎస్సార్ హఠాత్తుగా మరణించారు. తర్వాత కూడా ఆస్తి పంపకాలు జరగలేదు.ఈరోజు వరకు న్యాయంగా నాకు రావాల్సినదేదీ నా చేతుల్లో లేదు. స్వార్జితమని జగన్‌రెడ్డి చెబుతున్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులే. రాజశేఖర్‌రెడ్డి ఉన్నప్పుడే ఆస్తులు పంపిణీ చేశారనేది అవాస్తవం. ఈరోజు సాక్షిలో చూపినట్లుగా మా తాతల ఆస్తి చిన్నప్పుడే నా పేరిట పెట్టినంత మాత్రాన, అది నాన్న నాకు పంచిన ఆస్తి కాదు. నేను జగన్‌రెడ్డి ఆస్తుల్లో వాటా అడుగుతున్నాననేది హాస్యాస్పదం. కుటుంబ ఆస్తులు కనుక రాజశేఖర్‌రెడ్డి నలుగురు చిన్న బిడ్డలకు సమానంగా పంచాలనుకున్నారు. కాబట్టే ఈరోజు వరకు వీటి గురించి మాట్లాడుతున్నాం.



### ఏ స్వార్థం లేకుండా పార్టీని భుజాలపై మోశాను..

నాకంటూ వ్యక్తిగతంగా ఆస్తులపై మోజులేదు.వీళ్లు పెట్టిన హింసలకు ఈ ఆస్తులు కావాలనే కోరిక కూడా లేదు. కేవలం నా బిడ్డలకు ఈ ఆస్తులు చెందాలనేది రాజశేఖర్‌రెడ్డి అభిమతం గనుక.. ఈ రోజు వరకు కూడా అమ్మైనా, నేనైనా తపన పడుతున్నాం. ఇప్పటికీ అమ్మ వెయ్యిసార్లు వీళ్లను అడిగి ఉంటుంది. వందల కొద్దీ లేఖలు రాసి ఉంటుంది. అయినా నా బిడ్డలకు చెందాల్సిన ఆస్తిలో ఒక్కటీ ఇవ్వలేదు. రాజశేఖర్‌రెడ్డి చనిపోయిన తర్వాత పదేళ్లు జగన్ ఇబ్బందులు పడితే, నా ఇబ్బందులుగా భావించి శక్తికి మించిన సాయం చేశాను. తోడబుట్టిన వాడికోసం నా బిడ్డలను సైతం పక్కన పెట్టి, ఆయన పార్టీని నిస్వార్థంగా నా భుజాల మీద మోశాను. నా అవసరం ఉందనుకున్నారో ఏమో... పదేళ్లు బాగానే చూశారు. రాజశేఖర్‌రెడ్డి ఊహించినట్లుగానే గ్రాండ్ చిల్డ్రన్ నలుగురు సమానమన్నట్టే వ్యవహరించారు. ఆ పదేళ్లలో రూ.200 కోట్లు ఇచ్చామని చెప్తున్నది ఇందులో భాగంగానే. ఆ పదేళ్లు నా బిడ్డలకు సమాన వాటా ఉందని గుర్తిస్తూ.. కంపెనీలోని డివిడెండ్‌లో సగం వాటా నాకు ఇవ్వడమే ఈ రూ.200 కోట్లు. వాళ్లు చేసింది ఉపకారం కాదు, ప్రేమతో ఇచ్చింది అంతకంటే కాదు. నాకు సమాన వాటా ఉంది కాబట్టి డివిడెండ్‌లో సగం వాటా ఇచ్చారు. అది కూడా అప్పుగా చూపించమన్నారు.

### సీఎం కాగానే జగన్ మారిపోయారు..

సీఎంకాగానే జగన్ గుర్తుపట్టలేనంతగా మారిపోయారు. నాపై చిన్నచూపే కాదు.. సీఎం కాగానే విడిపోదామని ప్రతిపాదించారు. విడిపోవద్దని అమ్మ, నేను చెప్పాం. ఆస్తులు పంచుకుందామని విజయవాడకు రమ్మన్నారు. భారతి సిమెంట్స్, సాక్షిలో ఎక్కువ వాటా కావాలని అడిగారు. 60శాతం తీసుకుంటా..40శాతం ఇస్తానని జగన్ ప్రతిపాదించారు. తర్వాత అరగంటలో ఆస్తుల వాటా తేలిపోయింది. కొద్ది వారాల్లోనే ఎంవోయూ తయారైంది. నాకు రావాల్సిన వాటా ఇచ్చారు తప్పితే.. ప్రేమాభిమానాలతో కాదు.

2021లో నేను రాజకీయాల్లోకి అడుగుపెట్టా. జగన్‌కు ఇష్టం లేకుండా వచ్చానని కోపమొచ్చింది. రాజకీయాల్లో నన్ను అణచి వేసేందుకు చేయని ప్రయత్నం లేదు. ఆంధ్రాలో కాంగ్రెస్ తరఫున ప్రచారం చేస్తే అవమానించారు. సోషల్ మీడియాలో నాపై వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. నన్నే కాదు.. వివేకాపైనా సాక్షి మీడియాలో అసభ్యకరంగా ప్రచురించారు. ఎన్నికల్లో ఓటమికి నేనే కారణమని బలంగా నమ్మారు. విరోధం వద్దు.. మాట్లాడుకుందామని బంధువులను పంపారు. జగన్, భారతి, అవినాష్‌కు వ్యతిరేకంగా మాట్లాడొద్దని షరతు పెట్టారు. బంధువులు ఎంత ఒత్తిడి చేసినా షరతులకు ఒప్పుకోలేదు. అదేకోపంతో మళ్లీ నాతోపాటు అమ్మపై ఎన్సీఎల్టీలో కేసు వేశారు. మేం మోసం చేసి షేర్లు తీసుకున్నామని పేర్కొన్నారు.

### తల్లిపై కేసు వేసిన దుర్మార్గుడనే పేరు వస్తుందనే..

ప్రజల్లో అమ్మపై కేసు వేసిన దుర్మార్గుడనే పేరు వస్తుందని మాట మార్చారు. జగన్ బెయిల్ రద్దుకు కుట్ర చేస్తున్నామనే అభియోగం మోపారు. నిజానికి బెయిల్ రద్దు కాదు.ఎందుకంటే సరస్వతి షేర్స్ అటాచ్ కాలేదు.కంపెనీల్లో ఈడీ అటాచ్‌చేసింది షేర్లను కాదు.. రూ.32కోట్ల విలువైన భూములనే, షేర్ల బదిలీకి, ఆయన బెయిల్ రద్దుకు ఎలాంటి సంబంధం లేదు. సొంత తల్లిని కోర్టుకు ఈడ్చడం..ఆ తల్లికి ఎంత అవమానం? అమ్మను బాధపెట్టొద్దని.. అన్యాయంగా మాపై కేసు వేసిన సంగతి బయట పెట్టలేదు. కానీ కేసు వేసిన నెల రోజులకు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీని వెనుక జగన్ కారణమని ఎందుకు అనుకోకూడదు? నేను జగన్‌కు లేఖరాస్తే.. అది తెదేపా సోషల్ మీడియా ఖాతాలో పోస్టయితే నాకేంటి సంబంధం? నేను కానీ.. నా మనుషులు కానీ బయట పెట్టలేదని బైబిల్‌పై ప్రమాణం చేస్తా. జగన్ ఎవరి కొంగుచాటున ఉండి ఇదంతా చేస్తున్నారో అందరికీ తెలుసు. ఆస్తి, అధికారం కోసం ఇదంతా చేస్తున్నారని ప్రజలంతా గమనిస్తున్నారు.

### నా గురించి తెలియాలనే వాస్తవాలను మీ ముందుంచుతున్నా..

నా గురించి తెలియాలనే వాస్తవాలను మీ ముందుంచుతున్నా. నేను మోసం చేసినట్లు, ఆస్తి కోసం అత్యాశ పడినట్లు భావించవద్దనే లేఖరాశా. ఎంవోయూ నా చేతుల్లో ఐదేళ్లున్నా..ఒక్క ఆస్తి కూడా ఇవ్వలేదు. ఏ ఒక్క మీడియా, కోర్టుకు ఎంవోయూ విషయాన్ని నేను బయటపెట్టలేదు. ఆర్థికంగా ఇబ్బంది పడినా కుటుంబ గౌరవం కోసం ఎంవోయూను బయట పెట్టలేదు. వైఎస్సార్ అభిమానులను మానసిక క్షోభకు గురిచేసిందెవరో మీకు తెలుసు. కుటుంబ బంధం, స్నేహబంధంతో మనుషులు ఒక్కటవుతారు. వైఎస్సార్ బంధం' ఏర్పరచుకున్న ప్రతి వైఎస్సార్ బంధువుకి వివరణ ఇస్తున్నా. అమ్మను, నన్ను తప్పుగా అర్థం చేసుకోవద్దనే వాస్తవాలు చెబుతున్నా" అని షర్మిల లేఖలో పేర్కొన్నారు.

# టీడీపీ సభ్యత్వం కలిగి ఉండటం గౌరవంగా భావిస్తున్న ప్రజలు

◆ సెంట్రల్ నియోజకవర్గంలో 75 వేల సభ్యత్వాల నమోదుకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే బొండా ఉమా

విజయవాడ (చైతన్యరథం): టీడీపీ సభ్యత్వం కలిగి ఉండటం ప్రజలు గౌరవంగా భావిస్తున్నారని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. నియోజకవర్గం వ్యాప్తంగా 75 వేలకు పైగా సభ్యత్వాలు నమోదు చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని 21 డివిజన్ లో వాడవాడలా టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. శుక్రవారం బొండా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంపై సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ... 1982వ సంవత్సరంలో నెలకొల్పిన టీడీపీ నేటికి పెద్దఎత్తున ప్రజల మన్ననలు పొందుతుందంటే క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు ఉండటంతోనే సాధ్యమైందని అన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రతి ఏడాది పార్టీ



మహానాడులో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని, అందులో భాగంగా ఈఏడాది సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. శనివారం ఉదయం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మొదటి రెన్యువల్ సభ్యత్వాన్ని నమోదు చేసుకొనిఈ కార్యక్రమాన్ని ప్రారంభించబడుతుందని, ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. రూ.100తో పార్టీ సభ్యత్వం తీసుకుంటే రూ.5 లక్షల వరకు భీమా వర్తిస్తుందని, సభ్యత్వ రుసుము నగదు రూపంలో కాకుండా గూగుల్ పే, ఫోన్ పే ద్వారా నమోదు చేయొచ్చునన్నారు. గతంలో ఉన్న సభ్యులు రెన్యూవల్ చేసుకోవడంతోపాటుగా కొత్త సభ్యత్వాలపై దృష్టి సారించాలని కోరారు. సభ్యత్వం నమోదు అయిన తర్వాత వారి ఫోన్‌కు డిజిటల్ రూపంలో సభ్యత్వ నమోదు కార్డ్ వస్తుందన్నారు. సభ్యత్వ నమోదు చేసుకున్న వారు మరణిస్తే మట్టి ఖర్చుల కింద రూ.10వేలు, ప్రమాదంలో మరణిస్తే ప్రమాద బీమా ద్వారా రూ.5 లక్షలు పార్టీని నుంచి అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, వల్లభనేని సతీష్, ఘంటా కృష్ణమోహన్, ఎరుబోతు రమణారావు, తుమ్మలపెంట శ్రీనివాస్, దాసరి ఉదయశ్రీ, తదితర డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇన్‌ఛార్జులు తదితరులు పాల్గొన్నారు.



## సభ్యత్వ నమోదుపై ఎంపీ కలిశెట్టి అవగాహన సదస్సు

◆ ప్రతిఒక్కరూ నమోదుపై ప్రత్యేక దృష్టిసారించాలి

ఎచ్చెర్ల (చైతన్యరథం) : సభ్యత్వ నమోదుపై ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పార్టీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. శుక్రవారం రణస్థలం హెడ్ క్వార్టర్స్‌లో టీడీపీ సభ్యత్వ నమోదుపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొన్న ఆయన... పార్టీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ నమోదుపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో ఉండేలా చూడాలన్నారు. అనంతరం ఎంపీ కలిశెట్టి మాట్లాడుతూ... "తెలుగుదేశం పార్టీ అంటే తెలుగుజాతి ప్రగతి. తెలుగువారి భవిష్యత్తు. అటువంటి చారిత్రాత్మక పార్టీలో చేరేందుకు ఎదురుచూస్తున్న మీకోసం సభ్యత్వ నమోదు కార్యక్రమం-2024 నేటి నుంచి ప్రారంభం అవ్వబోతుంది. సభ్యత్వం నమోదు చేసుకోవడం ద్వారా తెలుగుదేశంపార్టీ సభ్యత్వాన్ని తీసుకున్న వారికి రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం అందిస్తుంది తెలుగుదేశం. గతంలో ఈ బీమా సౌకర్యం 2 లక్షలకు మాత్రమే ఉండేదని, కానీ ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ.5 లక్షలకు పెంచడం జరిగింది." అని ఎంపీ కలిశెట్టి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో రణస్థలం మండల పార్టీ అధ్యక్షులు లంక శ్యామలరావు, సీనియర్ నాయకులు గొర్లి లక్ష్మణ్‌రావు, పిసిని జగన్నాథం నాయుడు, డీజీఎమ్ శ్రీను, పిన్నింటి భాను, కనకారావు, మైలపల్లి పోలీస్, లంక ప్రభాకర్, ముక్కు ఆదినారాయణ, రౌతు శీను, బాలి శ్రీను, కలిశెట్టి రామారావు, కోరాడ రమణ, సూరాడ రాముడు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదును ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి

◆ సీఎం చంద్రబాబు చేస్తున్న కార్యక్రమాలతో టీడీపీకి మంచి పేరు వచ్చింది

◆ సభ్యత్వ నమోదు ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించండి

◆ పార్టీ శ్రేణులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

రాప్తాడు (చైతన్యరథం): నేటి నుంచి తెలుగుదేశం పార్టీ చేపట్టబోయే సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత టీడీపీ శ్రేణులకు దిశానిర్దేశ్యం చేశారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో ఆమె సభ్యత్వ నమోదు పై నాయకులతో సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జనం నుంచి వచ్చిన పార్టీ అని.. మన బలం ఏంటన్నది ఈ సార్వత్రిక ఎన్నికల్లోనే అర్థమైందని సునీత అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో మన పార్టీ పై ప్రజలకు మరింత నమ్మకం ఏర్పడిందన్నారు. మన పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందన్నారు. ఈ దీపావళికి ప్రతి కుటుంబానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుతం పార్టీ అధిష్టానం సూచించిన విధంగా శనివారం నుంచి సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్కరూ చురుగ్గా పాల్గొనాలన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకోవడం వలన కలిగే



ప్రయోజనాల గురించి కూడా వివరించారు. వంద రూపాయలతో సభ్యత్వ తీసుకుంటే.. రెండేళ్ల పాటు 2లక్షల వరకు ప్రమాదబీమా సౌకర్యం ఉండేదని.. కానీ ఇప్పుడు అదే వంద రూపాయలతో 5లక్షల వరకు ప్రమాదబీమా సౌకర్యం కల్పించారన్నారు. కుటుంబ పెద్దకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే.. వారి పిల్లల చదువులు, ఉద్యోగాలు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అందిస్తుందన్నారు. లక్ష రూపాయలు చెల్లిస్తే.. శాశ్వత సభ్యత్వం ఉంటుందన్నారు. భవిష్యత్ లో కార్యకర్తలకు, నాయకులకు ఏవైనా పదవులు రావాలన్నా.. కచ్చితంగా సభ్యత్వ నమోదు తప్పనిసరిగా ఉండాలన్నారు. సభ్యత్వ నమోదు అన్ని మండలాల్లో ప్రారంభమవుతుందని.. ప్రతి మండలంలో, ప్రతిరోజు ఒక్కొక్క గ్రామంలో ఇతర జిల్లాల నుంచి వచ్చిన ఇద్దరు సభ్యులు తో పాటు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో సభ్యత నమోదు ఉంటుందని వివరించారు. నాయకులు మన పార్టీ సానుభూతిపరుల ఇళ్ల వద్దకు వెళ్లి ఈ కార్యక్రమం నిర్వహించే బాధ్యత తీసుకోవాలని సునీత సూచించారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

◆ పవర్ లిఫ్టింగ్ విజేతలను అభినందించిన తంగిరాల సౌమ్య

నందిగామ (చైతన్యరథం): నందిగామ పట్టణం కాకాని నగర్‌లోని టీడీపీ కార్యాలయం నందు ఇటీవల గన్నవరం కేసరపల్లి గ్రామం నందు జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీలలో నందిగామకు చెందిన వారియర్స్ జిమ్ వారు గెలుపొందగా బంగారు పతకాలు, సిల్వర్, రజత పతకాలు పొందిన లకావత్ వెంకటేష్, పఠాన్ రహీం, బాలసైదులు, నీరజ్ కుమార్, జాన్ మోజేష్, అబ్దుల్ రహీమ్, ఆదిపూడి సాయి కిషోర్, అక్కల రాజేష్, సుమన్, హేమంత్, స్పందన, రుహిలను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... నందిగామకు చెందిన వారియర్స్ జిమ్ వారు ప్రక్క నియోజకవర్గంలో పోటీలకు వెళ్ళి అక్కడ గెలుపొంది నందిగామకు పేరు తీసుకొనిరావడం చాలా సంతోషంగా ఉందని ఇది నందిగామకు చాలా గర్వకారణమన్నారు. క్రీడలు పిల్లల మానసిక ఉల్లాసానికి, జీవిత గమ్యాలకు సోపానాలని తెలియజేస్తూ ఇదే వారియర్స్ జిమ్ నుంచి రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ కు ఎంపిక కాబడిన క్రీడాకారులకు, జిమ్ యాజమాన్యానికి తంగిరాల సౌమ్య అభినందనలు తెలియజేశారు. కార్యక్రంలో కూటమి నేతలు క్రీడాకారులు, జిమ్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.



## పశు సంపద మానవ మనుగడకు ఎంతో అవసరం

◆ టీడీపీ ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్



గుంటూరు (చైతన్యరథం) : ప్రాచీన కాలం నుండి మానవజాతి అభివృద్ధికి పశువులు ఎంతగానో ఉపకరిస్తున్నాయని, నేటి సమాజానికి కూడా పశు సంపద అవసరమని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. శుక్రవారం 21వ పశుగణనా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ ప్రారంభించారు. నవంబర్1 నుండి 4 నెలలపాటు అనగా ఫిబ్రవరి 28న ముగిసే పశుగణనకు అందరూ సహకరించాలని, గుంటూరు జిల్లాలోని 6,91,200 గృహాలను, పశువులను పెంచే సంస్థలను ఎన్యుమరేటర్లు సందర్శిస్తారని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. చివరిసారి 2019 సంవత్సరంలో 20వ పశుగణన జరిగిందని, గత వైసీపీ పాలనలో మానవులకే కాక పశువుల కూడా అన్యాయం జరిగిందని, పశుగణన కూడా చేయలేని పరిస్థితులలో గత ప్రభుత్వం పనిచేసిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి పశుగణన పోస్టర్లను, ఎన్యుమరేటర్లకు ఇచ్చే ట్రావెలింగ్ కిట్ బ్యాగులను ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక పశు గణన కార్యక్రమాన్ని నిర్దిష్ట సమయంలో సంపూర్ణ డేటాతో పూర్తిచేయాలని ఎమ్మెల్యే నసీర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్, పశువైద్యాధికారులు పాల్గొన్నారు.

## 28న శావల్యాపురంలో ఎమ్మెల్యే జీవీ ప్రజాదర్బార్

వినుకొండ (చైతన్యరథం): స్థానిక ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ నెల 28వ తేదీన శావల్యాపురం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్లు వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వెల్లడించారు. ఎక్కడి సమస్యలకు అక్కడే పరిష్కారమే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టబోతున్నామన్నారు. వారానికి ఒక మండలంలో నేరుగా సందర్శించి సమస్యలు వింటానని జీవీ ఆంజనేయులు ప్రకటించారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు తానే స్వయంగా ఈ ప్రజాదర్బార్‌కు హాజరు కానున్నట్లు తెలిపారు. శుక్రవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు...



శావల్యాపురం మండలంలోని ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారానికి వారంవారం ఈ కార్యక్రమం క్రమం తప్పకుండా నిర్వహిస్తామన్నారు. ప్రతి సోమవారం ఒక్కొక్క మండల కేంద్రంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1వరకు అధికారులు అందరితో కలిసి సమస్యలకు పరిష్కారాలు చూపిస్తామన్నారు.

